నవతెలంగాణ
మెదక్
1
శనివారం | 29 మార్చి 2025 | www.navatelangana.com

జాతీయ రహదారిపై కల్వర్టును ఢీకొట్టిన బైక్..

దంపతులు మృతి



నవతెలంగాణ-చౌటకూర్

జాతీయ రహదారి 161పై బైక్ కల్వర్టును ఢీకొట్టగా.. తీవ్రంగా గాయపడి దంపతులు మృతి చెందారు. పుల్కల్ ఎస్ఐ పాటిల్ క్రాంతి తెలిపిన వివరాల ప్రకారం.. ఫసల్‌వాది గ్రామానికి చెందిన చాకలి నర్సింలు(60), అతని భార్య జ్యోతి(55) ఎక్సెల్ బైక్‌పై జోగిపేట వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో చౌటకూర్ గ్రామ శివారులోని బీరప్ప గుడి ఎదురుగా ఉన్న కల్వర్టును వారి బైక్ ఢీకొట్టింది. ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా.. నర్సిములు అక్కడి కక్కడే మృతి చెందాడు. స్థానికులు గమనించి అంబులెన్స్ ద్వారా జ్యోతిని సంగారెడ్డి ప్రభుత్వ ఆసు పత్రికి తరలిం చారు. మెరుగైన వైద్యం కోసం ఎంఎస్ఆర్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆమె కూడా మృతి చెందింది. పోస్టుమార్టం నిమిత్తం వారి మృతదేహాలను సంగారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

గొంగల కుమార్‌ను కుల బహిష్కరణ చేసిన కులపెద్దలు

పట్టించుకోని పోలీస్ యంత్రాంగం



నవతెలంగాణ-మిరుదొడ్డి

మిరుదొడ్డి మండలం మల్లేపల్లి గ్రామంలోని కురుమ కులస్తులు గొంగల కుమారు కుటుంబాన్ని బహిష్కరణ చేశారు. గత కొన్ని రోజులుగా గ్రామంలో భూమి సమస్య కారణంగా కురుమ కులంలో కొన్ని గొడవలు మొదలయ్యాయి. ఈ విషయంపై స్థానిక కుల సంఘంలో కొన్నిసార్లు పంచాయతీ నిర్వహించారు. గత సంవత్సరం నుంచి గొంగల కుమార్ కుటుంబాన్ని కులపెద్దలు బహిష్కరించారు. ఈ విషయాన్ని పరిశీలించిన తనకు న్యాయం చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్‌లో, సీఐ, సీపీ కార్యాలయంలో బాధితుడు గొగల కుమార్ వినతి పత్రాల నుసమర్పించారు. అయినా ఈ విషయాన్ని ఎవరు కూడా పట్టించుకోవడం లేదని బాధితుడు గొగలకుమార్ ఆరోపించారు. చివరకు సార్ జర మా సమస్యను పరిష్కరించాలని కోరుతూ మీడియాను సంప్రదించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, పోలీసు యంత్రాంగం స్పందించి తమ కుటుంబ సమస్యను పరిష్కారించి, కులంలో ఉండేటట్లు చూడాలని కోరారు.

నారాయణ పాఠశాలలో ఘనంగా ఫ్యామిలీ బ్లెస్స్



నవతెలంగాణ-సంగారెడ్డి

నారాయణ ఉన్నత పాఠశాల సంగారెడ్డి బ్రాంచ్లో ఫ్యామిలీ బ్లెస్స్ అమ్మకు వందనం అనే పేరుతో తల్లిదండ్రుల పూజా కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులను పసుపు, పుష్ప గంధాలతో పూజించి పాదాలకు నమస్కరించి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు ప్రత్యక్ష దేవతలు అని.. నిత్యం వారిని పూజించాలని, వారు చూపినట్టు నడుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం వల్లి కుమార్, జడ్‌సిఓ కనకరాజు, ఏడి అశోక్ ఏవో అజయ్, వనిత, విపి తేజస్వి, ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అదించడమే లక్ష్యం



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలంచడమే లక్ష్యంగా తమ వైద్యశాల కృషి చేస్తున్నదని లక్ష్మీ వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ చంద్రయ్య అన్నారు. శుక్రవారం వైద్యశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. హైదరాబాద్ వైద్యశాలకు చెందిన ఐవీఎఫ్ ఫెర్టిలిటీ సెంటర్‌కు చెందిన డాక్టర్ మనసా రాణితో జహీరాబాద్ ప్రాంతంలోని రోగులకు ఉచిత సేవలు అందించేందుకు శాయశక్తుల కృషి చేస్తున్నామన్నారు. మెరుగైన వైద్యం కోసం ఇక్కడి నుంచి హైదరాబాద్‌కు వెళ్లగా.. అక్కడ కూడా ఉచిత వసతితోపాటు అనేక సౌకర్యాలను అందిస్తున్నట్టు తెలిపారు. జహీరాబాద్ ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బ్రహ్మోత్సవాలు విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు



నవతెలంగాణ-గుమ్మడిదల

రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి వీరభద్ర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసినందుకు ప్రతీ ఒక్కరికీ ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఏడు రోజులు నిర్వహించిన బ్రహ్మోత్సవాల్లో స్థానిక మండల ముఖ్య నాయకులు, ప్రజలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారన్నారు. ఎలాం టి అవాంఛనీయ ఘట నలు చోటు చేసుకోకుండా వీరభద్ర స్వామి కృపాకటాక్షాలతో పోలీస్ వారు భారీ భద్రత ఏర్పాటు చేశారని.. వారికి కూడా పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఇలాగే భవిష్యత్‌లోనూ పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



నవతెలంగాణ-వట్‌పల్లి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు రమేష్ జోషి తెలిపారు. తహసీల్దార్ శ్రీనివాస్‌తో కలిసి లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేస్తున్నామన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు అర్థరహితంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. కాగా ఆయా గ్రామాలకు చెందిన 66 మంది లబ్ధిదారులకు 66 లక్షల 7556 రూపా యల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ షంబిరె డ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మెన్ నారాయణ గౌడ్, ఉమ్మడి రేగో డ్ మండలమాజీ ఎంపీపీ పత్రివిటల్, ఉమ్మడి రేగోడు మండలం మాజీ జెడ్పిటిసి పాపయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లు అమలైతే.. కార్మికహక్కులు హరించబడతాయి

- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కారాములు
- సువెన్ ఫార్మా పరిశ్రమలో సీఐటీయూ ఎగిరిన ఎర్రజెండా



నవతెలంగాణ-పటాన్‌చెరు

లేబర్ కోడ్‌లు అమలులోకి వస్తే కార్మిక వర్గం.. హక్కులు లేని కార్మికవర్గంగా మిగిలిపోతుందని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో గల సువెన్ ఫార్మా పరిశ్రమలో సీఐటీయూ యూనియన్ ఏర్పా టైన సందర్భంగా శుక్రవారం ఆయన జెండా ఆవిష్కరిం చారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలన్నీ సీఐటీయూతోనే సాధ్యమన్నారు. కార్మి కులంతా ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతా యన్నారు. కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధపడాలని విజ్ఞప్తి చేశారు. మే 20న జరగబోయే దేశవ్యాప్త సమ్మెలో కార్మి కులంతా పాల్గొనాలన్నారు. లేబర్ కోడులు అమలులోకి వస్తే కార్మిక వర్గం హక్కులు లేని కార్మిక వర్గంగా మిగుల ఎతుందన్నారు. కార్మికుల శ్రమ దోపిడీ మరింత తీవ్రతరం అవుతుందని, కట్టు బానిసలుగా కార్మికులు మారతారన్నారు. ఈ నేపథ్యంలో జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సువెన్ ఫార్మా కార్మిక సంఘం అధ్యక్షులు కే.రాజయ్య సీఐటీయూ జిల్లా నాయకులు పాండురంగా రెడ్డి, జనరల్ సెక్రెటరీ బిఎస్ రాజులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ యూని యన్ నాయకులు వెంకటేష్, చంద్రయ్య, శ్రీనివాసు, చంద్ర కాంత్, తలారి శ్రీనివాస్, సోమన్న, ఏడుకొండలు, శంకర్, రాజు, నాగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గీతంలో విజయవంతంగా ముగిసిన జాతీయ కార్యశాల



నవతెలంగాణ-పటాన్‌చెరు

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మార్చి 26 నుంచి 28 వరకు 'పదార్థాల నిర్మాణ విశ్లేషణ కోసం ఎక్స్-రే విక్షేపం' (ఎక్స్-రే డిఫ్రాక్షన్ ఫర్ స్ట్రక్చరల్ అనాలిసిస్ ఆఫ్ మెటీరి యల్స్) అనే అంశంపై మూడ్రోజుల జాతీయ వర్క్‌షాపును విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమ ముగింపు సమావేశం శుక్రవారం జరగ్గా.. దేశం నలుమూలల నుంచి తరలివచ్చి, ఇందులో పాల్గొన్న ప్రతినిధుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యశాల ఎక్స్-రే డిఫ్రాక్షన్ (ఎక్స్ఆర్డీ) పద్ధతుల యొక్క లోతైన అన్వేష ణను అందించింది. నిపుణు ల ఉపన్యాసాలతో పాటు ఆచరణాత్మక శిక్షణ జతకలిసి, ఇందులో పాల్గొన్న వారికి నిర్మాణాత్మక విశ్లేషణలో అవసర మైన నైపుణ్యాలతో సన్నద్ధం చేసింది. ఐఐటీ హైదరాబా దులోని మెటీరియల్స్ సైన్స్, మెటలర్జికల్ ఇంజనీరింగ్ విభా గానికి చెందిన ప్రఖ్యాత విద్యావేత్త ప్రొఫెసర్ రంజిత్ రామ దురై ఈ కార్యక్రమంలో ప్రధాన వక్త, శిక్షకుడిగా వ్యవహ రించారు. ఎక్స్-రే డిఫ్రాక్షన్, డిఫ్రాక్టో మీటర్ జ్యామితి, అధునాతన పీక్ విశ్లేషణ పద్ధతుల యొక్క ప్రాథమిక సూత్రాలను ఆయా ప్రతినిధులు తెలుసుకున్నారు. దీనికి అదనంగా, ఎక్స్ఆర్డీ డేటాను వివరించడానికి అవసరమైన స్ట్రక్చరల్ రిఫైన్మెంట్ టూల్స్, సాఫ్ట్‌వేర్‌లపై ఆచరణాత్మక అనుభవాన్ని పొందారు. ఈ మూడు రోజుల నిర్విరామ కార్యక్రమంలో ప్రతినిధులందరినీ ఉత్సాహంగా ఉంచడమే గాక, ఎంతో విలువైన సమాచారాన్ని, బోధనానుభవాన్ని అలుపెరగకుండా పంచిన ప్రొఫెసర్ రంజిత్ రామదురైని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా దుశ్శాల ువ, జ్ఞాపికలను ఇచ్చి సత్కరించారు. నిర్మాణాత్మక, ప్రభావ వంతమైన అభ్యాస అనుభవాన్ని అందించిన ఈ కార్యశాలను భౌతికశాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ కె.విజయానందిని, డాక్టర్ సయాన్ చౌదని సమన్వయం చేశారు. ఈ మూడు రోజుల కార్యశాలలో దేశవ్యాప్తంగా పలువురు పరిశోధకులు, అధ్యాపకులు, పీజీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్యంగా ఎక్స్-రే డిఫ్రాక్షన్(ఎక్స్ఆర్డీ) పద్ధతులలో శిక్షణ పట్ల వారు తమ సంతృప్తిని వ్యక్తం శారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లో విద్యా, పరిశోధన పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేశారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి దామోదర



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేటలోని శ్రీరామ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం సాయంత్రం ప్రభుత్వం తరపున రంజాన్ పండుగ సంద ర్భంగా ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు పండ్లను తినిపించి ఉపవాసం దీక్షలను విరమింపజేశారు. వారికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు ముస్లిం సోదరులు ఆయనను సన్మానించారు. ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం పట్ల ముస్లిం సోదరులు మంత్రికి కృతజ్ఞ తలు తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పాండు, రాష్ట్ర మార్కెట్ డైరెక్టర్ ఎస్. జగన్మోహన్ రెడ్డి, జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం. జగన్మోహన్ రెడ్డి, ఏ జి పి షంషీర్ బేగ్, తహసిల్దార్ విష్ణు సాగర్, కమిషనర్ తిరుపతి, ఉప తహ సిల్దార్ మధుకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ పద్మనాభ రెడ్డి, మాజీ సర్పంచులు ఎస్. కృష్ణారెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఆక్సా నిపల్లి, పిఎసిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, మాజీ కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, ఆకుల చిట్టిబాబు,ప్రవీణ్, రంగ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటా యించాలని, ఉద్యోగులకు పీఆర్సీ వెంటనే ప్రకటించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వై.జ్ఞానమంజరి ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. కొత్త ఉపాధ్యాయులకు సంగారెడ్డి డివిజన్ స్థాయి ఉపా ధ్యాయ శిక్షణా కార్యక్రమా న్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపా ధ్యాయ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవన్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో విద్యారంగ కేటాయిం పులు 7.1 శాతం మాత్రమే ఇచ్చారని.. దాన్ని 15శాతం ఇవ్వాల్సిన అవసరం ఉన్నదన్నారు. వెంటనే 15శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. 2023 జూలై నుండి ఇవ్వాల్సిన పిఆర్సి ఇప్పటివరకు పిఆర్సి కమిషన్ రిపోర్ట్ వెలువరించకపోవడం, పీఆర్సీ ప్రకటిం చకపోవడం చాలా అన్యాయమన్నారు. పెరుగుతున్న ధరలు, ఉద్యోగుల సామాజిక స్థితిగతులు దృష్టిలో ఉంచు కొని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ఉద్యోగ ఉపాధ్యాయులకు 30శాతం ఫిట్మెంట్‌తో పిఆర్సి ప్రకటించి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాగా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల సర్వీసు రూల్స్, సెలవు నిబం ధనలు, ఉపాధ్యాయ ఉద్యమం అంశాలపై తరగతులు నిర్వ హించినట్టు చెప్పారు. సెలవు నిబంధనలు సర్వీసు నిబం ధనలు టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి. లక్ష్మారెడ్డి ఉపాధ్యాయ ఉద్యమంపై టీఎస్‌యూ టీఎఫ్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు బోధించారు. ఈ కార్యక్రమ ంలో టీఎస్‌యూ టీఎఫ్ జిల్లా అధ్యక్షులు కే. అశోక్, ప్రధాన కార్యదర్శి బి.సాయిలు, ఉపాధ్యక్షులు జే.కాశీనాథ్, కోశాధి, కారి పి.శ్రీనివా సరావు, జిల్లా కార్యదర్శులు బి.సాయితేజ, వి.అనురాధ, నాయకులు డి.మునేష్ సంగారెడ్డి డివిజన్ స్థాయిలో పనిచేస్తున్న నూతనంగా నియామకమైన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఏపిడి బాల్‌రాజ్



నవతెలంగాణ-న్యాల్ కల్

న్యాల్ కల్, అత్నూర్ గ్రామాల్లో ఉపాధి హామీ ఏపిడి బాలరాజ్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. నర్సరీ పెంపక నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న గ్రామ కార్యదర్శిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏపిడి బాలరాజ్ ఉపాధి హామీ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఏప్రిల్ 10లోపు 200 పనులు గుర్తించాలని ఉపాధిహామీ అధికారులకు, టెక్నికల్ అసిస్టెంట్లకు సూచిం చారు. ఉపాధి హామీ పనుల్లో త్రాగునీరు కనీస సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎంపీఓ సౌజన్య ఏపిఓ రంగారావు, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

బాధితులపై అక్రమ కేసులా?

- గోంగ్లూర్ ఘటనలో బాధితులపైన పెట్టిన కౌంటర్ కేసులు ఎత్తివేయాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మానిక్



నవతెలంగాణ-జోగిపేట

దాడికి పాల్పడిన సినీ నిర్మాత మేడికొండ వెంకట మురళీకృష్ణను అరెస్ట్ చేయకుండా.. బాధితులపైన అక్రమంగా కౌంటర్ కేసులు పెడతారా? అని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్య క్షులు అతిమేల మానిక్ ప్రశ్నించారు. జోగిపేటలో దళిత సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. సీనియర్ దళిత నాయకుడు పల్లె సంజీవ య్యపై, ఆయన కుటుంబ సభ్యులపై సినీ నిర్మాత మేడికొండ వెంకట మురళీకృష్ణ దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డా న్నారు. ఈ ఘటన జరిగి వారం రోజులైనా అతనిపై ఎటు వంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. పైగా బాధితులు పల్లె సంజీవయ్య, అతని కుమారుడు క్రాంతి కిరణ్‌తో పాటు మరో 12 మంది బాధిత రైతుల పైన అక్ర మంగా కౌంటర్ కేసులు పెట్టారన్నారు. చనిపోయిన వ్యక్తి పైన కూడా కేసు పెట్టారని.. దీన్నిబట్టి పోలీసుల విచారణ ఎవరి పక్షాన జరుగుతుందో అర్థమవు తుందన్నారు. మురళీకృష్ణ రైతుల వద్ద భూములు లీజుకు తీసుకొని అవి తిరిగి రైతులకు ఇవ్వకుండా దౌర్జన్యాలు, మోసాలు చేస్తూ అక్ర మంగా రిజిస్ట్రేషన్లు కూడా చేసుకున్నా ఎవరూ పట్టించుకో లేదన్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన న్యాయం జరుగలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నార న్నారు. మురళీకృష్ణ పై గతంలోనే పలు హత్యాయత్నం, ఎస్సీ ఎస్టీ, అట్రాసిటీ కేసులు ఉన్నాయ న్నారు. అతనిపై ఎటువంటి చర్యలు తీసు కోకపోవడంతోనే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయన్నారు. తక్ష ణమే మురళీకృష్ణపై రౌడీ షీట్, పీడీ యాక్ట్ వర్తింపజేసి కఠిన ంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మురళీ కృష్ణ భూ దందా లు, భూముల లీజు, అక్రమ రిజిస్ట్రేషన్లు, రైతులకు చేసిన మోసాలపై వెంటనే విచారణ జరపాలన్నారు.అక్రమ రిజి స్ట్రేషన్‌లను రద్దు చేయాలనీ, లీజుకు తీసుకున్న భూములను తిరిగి రైతులకు అప్పగించాలని బాధిత రైతులు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.. పల్లె సంజీవయ్య అతని కుట ుంబ సభ్యులపై బాధిత రైతులపై పెట్టిన అక్రమ కౌంటర్ కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. బాధిత రైతులకు న్యా యం జరిగేంత వరకు దళిత, సామాజిక ప్రజాసంఘాలు వా రికి అండగా ఉండి పోరాడుతాయన్నారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ మాజీ జిల్లా కార్యదర్శి విద్యాసాగర్, దళిత సేని య ర్ నాయకులు సంటనోళ్ళ సంజీవయ్య, దుర్గయ్య, ప్రసా ద్, మోహన్, మాలమహానాడు నాయకులు కరుణాకర్, సామా జిక సంఘాల నాయకులు ప్రశాంత్, పల్లెకృష్ణ, పల్లె అరుణ్, సామాజికదళిత ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాల విక్రయం

- రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఎంఈఓ
- సుమారు ఐదు లక్షల పాఠ్యపుస్తకాలు ఉన్నట్టు అంచనా
- పాఠ్యపుస్తకాలు ఉంచిన గది సీజ్



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని రాజోల్‌లో గల నక్షత్ర వెంచర్‌లో ఉన్న 'ఇందు ఇంటర్నేషనల్ స్కూల్‌లో పాఠ్య పుస్తకాలను విక్రయిస్తూ రెడ్ హ్యాండ్‌గా పట్టుబడ్డారు. ఎంఈ ఓ బసవరాజ్‌కు పాఠశాలలోని విద్యార్థుల తల్లిదండ్రులు ఫోన్ ద్వారా.. తమ వద్ద పాఠ్యపుస్తకాలను విక్రయిస్తూ అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. దాంతో ఎంఈఓ బసవరాజ్ సిబ్బందితో కలిసి పాఠశాలకు వెళ్లి పరిశీ లించారు. పాఠశాలలోని ఒక గదిలో పాఠ్యపుస్తకాలు పెట్టి విక్రయిస్తున్నట్టు గుర్తించారు. ఫిర్యాదు చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు కూడా అక్కడే ఉండి సమాచారం ఇవ్వడంతో పాఠశాల యజమాన్యం వ్యాపారం బయటపడింది. అయితే గదిని సీజ్ చేసేందుకు కనీస వస్తువులు ఇవ్వాలని యజమాన్యాన్ని ఎంఈఓ సిబ్బంది అడగ్గా సహకరించలేదు. దాంతో జహీరాబాద్ పట్టణం నుండి సీజ్ చేసేందుకు కావాల్సిన సామాగ్రిని తీసుకువచ్చి సీజ్ చేశారు. ఈ విషయంలో తమకు ఏమి తెలియనట్టు వ్యవహరిస్తున్న పాఠశాల యజమాన్యం.. తమ పాఠశాలలోకి అనుమతి లేనిది ఎవరూ కూడా లోపటికి రాకూడదని సెక్యూరిటీ సిబ్బందిని గేటు వద్ద అలర్ట్ చేసి కనీసం పాత్రికేయులకు కూడా లోపటికి వద'ల్లేదు. దాంతో సమస్య జటిలంగా మారింది. చివరికి ఎంఈ ఓ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన పాఠ్య పుస్తకాలున్నింటిని, ఆ గదిని సీజ్ చేసి వివరాలను డీఈవోకు తెలిపారు.



అనంతరం ఎంఈఓ బస్వరాజ్ మాట్లాడుతూ.. విద్యా ర్థుల తల్లిదండ్రులు ఫిర్యాదుతో తనిఖీ చేశామని.. ఈ క్రమం లో పాఠశాలలో పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్నట్లు గుర్తించా మన్నారు. ఈ విషయాన్ని జిల్లా ఉన్నత అధికా రులకు తెలి యజేశామని.. వారి ఆదేశాలతో నడుచు కుంటా మన్నా రు. కాగా అధికార పార్టీకి చెందిన పలువురు నాయ కుల కుటుంబ సభ్యులు పాఠశాలలో డైరెక్టర్లుగా ఉండటంతో.. సదరు యజమాన్యం ఓ మంత్రి ద్వారా డీఈఓ వెంకటేశ్వర్లుకు ఫోన్ చేయించి పుస్తకాలను విడుదల చేయాలని ఒత్తిడి తీసుకువ చ్చినట్టు ఆరోపణలు వస్తున్నాయి. మొదటిసారి తప్పుగా భావించి యజమాన్యంతో లెటర్ తీసుకొని.. సీజ్ చేసిన పుస్తకాలను విడుదల చేయాలని ఎంఈఓకు డీఈఓ ఆదేశాలు జారీ చేశారు.

ఇదే విషయమై పాఠశాల డైరెక్టర్ చంద్రిక రెడ్డి మాట్లాడుతూ.. రంజాన్, ఉగాది పండుగ సెలవులు ఉన్నందున పలువురు విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు పాఠశాలలో ఉంచి వారికి అందించేందుకు మాత్రమే కొన్ని పాఠ్యపుస్తకాలను ఉంచినట్లు తెలిపారు.

ఏ వార్ ఆఫ్ లవ్ జగ్గారెడ్డి

- సినీ రంగ ప్రవేశం
- నిర్మాతగా యాక్టర్‌గా ద్విపాత్రభినయం
- 'జయలక్ష్మి సినిమాస్' బ్యానర్ ఏర్పాటు
- మాస్ లీడర్‌గా ప్రత్యేక గుర్తింపు...



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

అసలు పేరు తూర్పు జయప్రకాశ్‌రెడ్డి కానీ..! అందరి నోటా పిలవబడేది జగ్గారెడ్డి. సన్నిహితులు పిలుచుకునేది జగ్గన్న. ఊర మాస్ లీడర్‌గా పేరుంది. ఇన్నాళ్లు రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించిన జగ్గారెడ్డి మరో వైపు సినిమా రంగంలోనూ అడుగు పెట్టారు. 'జయలక్ష్మి సినిమా' పేరిట బ్యానర్‌ను ఏర్పాటు చేసిన జగ్గారెడ్డి తొలి ప్రయత్నంలోనే సినీ నిర్మాతగా యాక్టర్‌గా రంగ ప్రవేశం చేయబోతున్నారు. రాజకీయాల్లో సంచలన వ్యాఖ్యలు చేస్తూ తరచూ మీడియాలో ఉండే జగ్గారెడ్డి ఇక నుండి సినీ ఇండస్ట్రీలోనూ తన ప్రత్యేకతను చాటుకోబోతున్నారు.

సంగారెడ్డి రాజకీయ ముఖచిత్రంలో జగ్గారెడ్డి తెల్వని వాళ్లుండరు. ఆయన మూలాలు ఆర్ఎస్ఎస్ భావజాలం కావడంతో తరచూ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో మునిగితేలుతుంటారు. మరో పక్క మత సామరస్యం కోసం ఇతర మతస్తులతోనూ ఆప్యాయంగా ఉంటూ వారి పండగల్లోనూ యాక్టీవ్‌గా పాల్గొనడంలో ముందుంటారు. రాజకీయంగా చూస్తే ఆయన తొలుత బీజేపీ తర్వాత టీఆర్ఎస్ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. మున్సిపల్ చైర్మెన్‌గా, ఎమ్మెల్యేగా గెల్చి ప్రజాప్రతినిధిగా ప్రజలకు దగ్గరగా ఉంటూ వచ్చారు. పార్టీ పరంగా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గాంధీ భవన్ కేంద్రంగా తరచూ పొలిటికల్ స్టేట్‌మెంట్స్ ఇస్తూ ఉంటారు. గత ఎన్నికల్లో ఓడిపోవడానికి గల కారణాలను బహిరంగంగా ప్రకటించుకున్న జగ్గారెడ్డి ఆ బలహీనతల్ని అధిగమించేందుకు ఏలాంటి ప్రయత్నం చేయకపోయినా మరో పంథాను ఎంచుకున్నారు. సినీ రంగంలోకి రావడం ద్వారా మరింత పబ్లిసిటీ వచ్చే అవకాశముంది. కాస్త కళాపోషణ కూడా ఉండడంతో సినిమాల్లో నటించేందుకు ఆసక్తి చూపి ఏకంగా సినిమాను నిర్మించడమే కాకుండా యాక్టర్‌గా నటించబోతున్నారు.

ఏ వార్ ఆఫ్ లవ్..జగ్గారెడ్డి సినిమా

వడ్డి రామానుజం చెప్పిన స్టోరీ కథను విని నచ్చడంతో సినిమాలో నటించేందుకు అంగీకరించినట్లు జగ్గారెడ్డి ఇటీవల ప్రకటించారు. జయలక్ష్మి సినిమా పేరిట బ్యానర్ స్థాపించడమే కాకుండా ఆ బ్యానర్‌పై స్వయంగా జగ్గారెడ్డి సినిమాను నిర్మించబోతున్నారు. ఉగాది పండగ రోజున హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 14, నందినగర్‌లో సినిమా కోసం ప్రత్యేక కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. ఇప్పటికే ఏర్పాట్లు పూర్తియినట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. తన నిజ జీవితానికి దగ్గరగా ఉండే పాత్ర కావడంతో తాను నటిస్తున్నట్లు వెల్లడించారు. జగ్గారెడ్డి స్వయంగా నటిస్తున్న సినిమా కావడంతో సినిమా ఎలా ఉంటుందో... తన పాత్రలో ఎలా నటిస్తారో..? అనే ఆసక్తి ఆయన సన్నిహితుల్లో వ్యక్తమవుతోంది. ఇప్పటి వరకు రాజకీయాల్లో యాక్టీవ్‌గా ఉంటూ ఓటములు, విజయాల్ని చవిచూసిన జగ్గారెడ్డి సినిమా రంగంలో ఏ మేరకు విజయాలు సాధిస్తారో... చూడాలి.

అదృశ్యమైన వలస కూలీలు మృతి

వ్యవసాయ బావిలో తేలిన మృతదేహాలు





నవతెలంగాణ-కోహిర్

సుమారు 20 రోజుల క్రితం అదృశ్యమైన ఇద్దరు వలస కూలీలు వ్యవసాయ బావిలో శవమై తేలారు. ఈ ఘటన మండలంలోని పైడిగుమ్మల్ గ్రామంలో జరిగింది. ఎస్ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. వైద్యనాథ్ భట్(25), హరిసింగ్(30) తమ కుటుంబాలతో కలిసి పైడిగుమ్మల్ గ్రామశివారులో గల ఫామ్‌ల్యాండ్‌లో గత కొంతకాలంగా పనిచేస్తు అక్కడే నివాసముంటున్నారు. అయితే ఈనెల 10న బయటికి వెళ్ళిన వారిద్దరూ తిరిగి ఇంటికి రాలేదు. దాంతో సూపర్‌వైజర్ 13వ తేదిన పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే ఫామ్‌ల్యాండుకు అర కిలోమీటరు దూరంలో ఉన్న మనియార్‌పల్లి శేఖర్, ఈశ్వర్ పొలంలోని పాడుబడిన వ్యవసాయ బావి నుంచి దుర్వాసన రావడంతో వెళ్లి చూడగా తప్పిపోయిన వ్యక్తులు శవమై కనిపించారు. శుక్రవారం మధ్యాహ్నం క్రేన్ సాయంతో మృత దేహాలను వెలికి తీశారు. సంఘటన స్థలంలో పోస్టుమార్టం నిర్వహించి పైడిగుమ్మల్ శ్మశానవాటికలో దహన సంస్కారాలు నిర్వహించారు. మృతుడు హరిసింగ్‌కు భార్య, కొడుకు ఉన్నారు. వైద్యనాథ్ భట్‌కు వివాహం కాలేదు. మద్యం మత్తులో చీకట్లో దారి తెలియక బావిలో పడి మరణించి ఉంటారని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

నవతెలంగాణ

2

సంగారెడ్డి

శనివారం | 29 మార్చి 2025 | www.navatelangana.com

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

నవతెలంగాణ-సదాశివపేట



సదాశివపేట పట్టణంలోని పిట్టలకేరి మజీద్ వద్ద మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం సందంర్భంగా ముస్లింలకు ఇఫ్తార్ విందును శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల మౌలికల సదుపాయాల సంస్థ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. మైనారిటీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముస్లింల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందజేయడం చేరిన జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కంది కృష్ణ, పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ రామా గౌడ్, మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, మాజీ కౌన్సిలర్లు రాయపాడు రమేష్, పట్లూరి నాగరాజుగౌడ్, శంకర్ గౌడ్, గుండు రవి, మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పట్నం సుభాష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని సాయిబాబా ఫంక్షన్‌హాల్‌లో పవిత్ర రంజాన్‌ను పురస్కరించుకొని శుక్రవారం ఏర్పా టుచేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు పండ్లను తినిపించి ఉపవాసం విరమింపజేశారు. అనంతరం ముస్లిం సోదరులందరూ ఎమ్మెల్యేను సన్మానించి.. ఇంత పెద్దఎత్తున ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి, ఎమ్మె ల్యేకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి, నగేష్ కుమార్ శేట్కర్ మాజీ జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు, రాకేష్ శేట్కర్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ఆనంద్ స్వరూప షేట్కర్ మాజీ మున్సిపల్ చైర్మన్, దారం శంకర్ సెట్ మున్సిపల్ వైస్ చైర్మెన్, మున్సిపల్ కౌన్సిలర్లు, తాహెర్ మండలాధ్యక్షులు, ముంతాజ్ సెట్ మాజీ ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా భౌతిక రసాయన శాస్త్రం పరీక్ష

నవతెలంగాణ-సంగారెడ్డి

ఎస్సెస్సీ భౌతికరసాయన శాస్త్రం పరీక్ష శుక్రవారం ప్రశాంతంగా జరిగినట్టు జిల్లా విద్యాధికారి ఎస్.వెంకటేశ్వర్లు తెలిపారు. 22411 మంది విద్యార్థులకు గాను 22372 మంది హాజరయ్యారని.. 39 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారన్నారు. హాజరు శాతం 99.8గా ఉందన్నారు. డైరెక్టర్ అడల్ట్ ఎడ్యుకేషన్ అధికారి జి.ఉషారాణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిగ్వాల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల బుధేర, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంది కంది పరీక్ష కేంద్రాలలో పరిశీలిం చారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు రామచంద్రపురం మండలంలోని 3 పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. అసిస్టెంట్ కమిషనర్ పండరి నాయక్ సదాశివపేట మండలంలోని 3 పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ ఆఫీసర్స్ 23 పరీక్ష కేంద్రాలను సందర్శించారు.

జంగంపేటలో మంచినీటి కటకట

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని జంగంపేట గ్రామంలో మంచినీటి కోసం అవస్థలు తప్పడం లేదని మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంచినీటితోపాటు ఇంటి అవసరాలకు కూడా నీరు రావట్లేదని మండిపడుతున్నారు. దాదాపు పక్షం రోజులుగా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో.. తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం నిమ్మకునీరొత్తినట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

నవోదయకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని తాటిపల్లి గ్రామంలో గల యునైటెడ్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు మఠం శ్రీనిధి, పల్లె మనుతేజ్‌లు నవోదయకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఈ స్కూల్ కరస్పాండెంట్ తాటిపల్లి మల్లేశం విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపార్హు



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మార్కింగ్

నవతెలంగాణ-వట్‌పల్లి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులు వేగాన్ని పెంచాలని మంజూరైన ప్రతి ఒక్కరూ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించాలని ఇన్చార్జి ఎంపీడీవో అంజయ్య కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు రమేష్ జోషి అన్నారు. మండలంలోని సాయిపేట గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి హౌసింగ్ ఏఈ మార్కింగ్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారమే ఇండ్ల నిర్మాణము చేపట్టాలన్నారు. అలా నిర్మాణాలు చేపట్టితేనే నిధులు వస్తాయన్నారు. నిబంధనలను పక్కకు పెట్టి నిర్మాణాలు జరిపితే మీరే బాధ్యులు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శితో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-చౌటకూర్

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు నత్తి దశరథ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ఆయా గ్రామాలకు చెందిన 21 మంది లబ్దిదారులకు సంబంధిత చెక్కులను ముఖ్య అతిథులు జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ జగన్మోహన్ రెడ్డి, తహసిల్దార్ మన్నె కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజు, మండల ఉపాధ్యక్షులు కలాలి రామాగౌడ్, గ్రామాధ్యక్షులురమేష్, సీనియర్ నాయకులు మల్లారెడ్డి,వెండికోల్ రాములు,సార గోవర్ధన్, ఈశ్వర్‌గౌడ్, మండల మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎండి కైసర్, కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారు లకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మెన్ యన్.గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్‌రెడ్డి ఆదేశాలతో లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.



ఉగాది పంచాంగం ఆవిష్కరణ

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ బ్రాహ్మణ సేవా సంస్థ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డులోని సంస్థ కార్యాలయంలో విశ్వవసు నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమాన్ని శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంస్థ అధ్యక్షులు రాజ్ కుమార్ దేశ్ పాండే పాల్గొని మాట్లాడుతూ.. పంచాంగం అంటే తిధి, వార, నక్షత్ర, కరణం, యోగంలని అర్థం అని వివరించారు. శుభ, అశుభ ముహూర్తాలు, గ్రహణాలు పంచాంగం లో తెలుస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కృష్ణ రావు, రాఘవేంద్ర రావు, వసంత్ రావు, మురళి అయ్యర్, మహిళా అధ్యక్షులు సరస్వతి కుల్కర్ణి, ఉపాధ్యక్షురాలు నర్మదా దేశపాండే, ప్రధాన కార్యదర్శి అఖిల జోషి, కోశాధికారి భవాని కుల్కర్ణి మంజులా కుల్కర్ణి, గాయత్రి అయ్యర్, చంద్ర కళ, సీనియర్ జర్నలిస్ట్, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

పికెట్స్, నైట్ బీట్స్‌పై ఎస్పీ ఆకస్మిక తనిఖీ

- జగ్నికా రాత్ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పికెట్స్ ఏర్పాటు
- అర్ధరాత్రి సంగారెడ్డి పట్టణంలో పలు ప్రాంతాలను సందర్శించి, ప్రజలతో మాట్లాడిన ఎస్పీ

నవతెలంగాణ-సంగారెడ్డి



జగ్నికా రాత్ సందర్భంగా ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఏర్పాటు చేసిన పికెట్స్, బీట్‌లను జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ గురువారం అర్ధరాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని పలు ప్రాంతాలను సందర్శించి.. ముస్లిం సోదారులతో మాట్లాడి, వారి ఆచార్య సాంప్రదాయాల గురించి తెలుసుకున్నారు. అన్ని మతాలకు చెందిన పండగలను కలిసి జరుపుకోవాలని, ఒకరి మత సాంప్రదాయాలను మరొకరు గౌరవించి, మత సామరస్యాన్ని చాటాలని ఎస్పీ సూచించారు. అనంతరం బీట్స్ పికెట్స్‌ను చెక్ చేస్తూ.. విధి నిర్వాహణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి శాంతి భద్రతల సమస్యల తలెత్తడానికి అవకాశం ఉన్న వెంటనే సంభందిత అధికారులకు సమాచారం అందించాలని సూచిస్తూ.. త్వరగా స్పందించడం ద్వారా సమస్యను జటిలంకాకుండా నివారించవచ్చు అన్నారు. సంఘవిద్రోహ శక్తులు ఎవరైన జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేదిలేదని, ఆ వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈపీఎఫ్ఓ చందాదారులకు మెరుగైన సేవలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఈపీఎఫ్ఓ చందాదారులకు మెరుగైన సేవలందించడమే తమ లక్ష్యం అని ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) పటాన్ చెరు ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమీషనర్ విశాల్ అగర్వాల్ అన్నారు. ప్రయాస్ పథకం ద్వారా ఈ నెలలో పదవి విరమణ చేసిన47 మంది చందాదారులకు పెన్షన్ చెల్లింపు (పిపిఓలు) ధ్రువపత్రాలను శుక్రవారం అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాస్ కార్యక్రమం తమ చందాదారులకు మెరుగైన సేవలందించాలనే తమ నిబద్ధతను నెరవేర్చడానికి ఒక ప్రయత్నం అన్నారు. ఈ పథకం అర్హత కలిగిన ఈపీఎఫ్ఓ సభ్యులకు పదవీ విరమణ చేసిన నెలలోనే పెన్షన్ ప్రయోజనాలను మంజూరు చేసే ప్రక్రియను క్రమబద్దీకరించడం, వేగవంతం చేయడం, పదవీ విరమణలోకి సాఫీగా మారేలా చేయడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. మార్చ్ నెలలో పదవీ విరమణ పొందిన 47 మంది చందా దారులకు పీపీఓలను జారీ చేసి అందులో 20 మందికి కార్యాలయం లో ధ్రువపత్రాలు అందజేశారు. తమ పదవీవిరమణ ప్రయోజనాలను పొందే ప్రక్రియను సులభతరం చేయడానికి, వేగవంతం చేయడానికి ఈపీఎఫ్ఓ చేసిన కృషికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పీఎఫ్ కమిషనర్ దిలీప్ మీనా, సెక్షన్ సూపర్‌వైజర్ జానకి రామారావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రక్త దానం చేయండి.. ప్రాణదాతలుగా నిలవండి

- ఆత్మకూర్ బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షుడు తమ్మలి రవి

నవతెలంగాణ-సదాశివపేట



రక్త దానం చేసి ప్రాణ దాతలుగా నిలవాలని ఆత్మకూర్ బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షుడు తమ్మలి రవి సూచించారు. ఓ మహిళకు అత్యవసరంగా రక్తం అవసరమైన నేపథ్యంలో.. యువకుల సాయంతో రక్త దానం చేయించి మరోమారు మానవత్వం చాటా రు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. ఆత్మకూరు గ్రామానికి చెందిన ఇందూరి మంజులకి గుండె ఆపరేషన్ కోసం 3 యూనిట్ల రక్తం అవసరమని వైద్యులు తెలిపారు. దాంతో ఆమె కుటు ంబ సభ్యులు ఆత్మకూర్ బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షు డు తమ్మలి రవిని సంప్రదించారు. ఆయన చొరవ తో ఆత్మకూర్ గ్రామ యువకులు గొంగులూరి శ్రీకాంత్ మున్నిపల్లి, సాయి వంశీ, సింగూరు సాయిక్రిష్ణ అనే యువకులు రక్త దానం చేసి మానవత్వాన్ని చాటారు. అనంతరం రక్తదాతలు మాట్లాడుతూ.. స్థానికంగానే కాకుండా ఎవరికి రక్తం అవసరం ఉన్నా తాము ముందుకొచ్చి రక్త దానం చేస్తామన్నారు. తదనంతరం తమ్మలి రవి మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ రక్త దానం చేసి ప్రాణదాతలుగా నిలువాలన్నారు. మూడు నెలలకు ఒక్కసారి రక్తదానం చేస్తే మరింత ఆరోగ్యంగా ఉంటారన్నారు. రక్త దానంచేసి ప్రాణదాతగా నిలిచిన వారికి ఆత్మ కూర్ బ్లడ్ డోనర్స్ క్లబ్ తరపున అభినందనలు తెలిపారు.

ఉపాధి హామీకి రూ.2 లక్షల కోట్లు కేటాయించాలి

నవతెలంగాణ-కొండాపూర్



ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్‌లో రూ.2లక్షల కోట్లు కేటాయించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.నర్సిములు డిమాండ్ చేశారు. మండలంలోని గంగారం, మారేపల్లి గ్రామాల్లో శుక్రవారం పర్యటించి కూలీల ఇబ్బందులను తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తూ కూలీలకు ఇబ్బందులు పెడుతున్నదన్నారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం(ఎన్, ఎమ్, ఎమ్,ఎస్) తీసుకువచ్చి రోజుకు పని ప్రదేశంలో 2 ఫోటోలు తీయాలని నిబంధన తెచ్చిందని.. దీని ద్వారా కూలీలకు రోజు హాజరు పడడం లేదన్నారు. 15 రోజుల్లో డబ్బులు ఇవ్వాలని చట్టం చెబుతున్నా.. రెండు నెలలైనా కూలీ డబ్బులు ఇవ్వకపోవడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. చేసిన పనికి డబ్బులు రాక కూలీలు అప్పులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం చెరువులు, కుంటలు, వాగులు, కాలువలు లాంటి పనులను తొలగించి చిన్నచిన్న పనులను చూయించడంతో కూలీలకు పనులు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన రోజుకు రూ.300 కూలీ ఎక్కడా రావడం లేదని.. పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలీ రూ.600కు పెంచాలన్నారు. పని ప్రదేశంలో మరణించిన కూలి కుటుంబానికి ప్రభుత్వం రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలన్నారు. పని ప్రదేశంలో మెడికల్ కిట్లు లేకపో వడంతో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని మెడికల్ కిట్లను వెంటనే పని ప్రదేశంలో ఉంచాలన్నారు. పని ప్రదేశంలో ప్రమాదాలు జరిగితే ప్రైవేట్ హాస్పిటల్‌లో చూయించి గాయాలు మానేంతవరకు సగం పేమెంట్ ఇవ్వాలని చట్టం చెబుతున్నా. ఎక్కడా అమలు కావడం లేదన్నారు. రెండు నెలల బకాయిలను వెంటనే ఇవ్వాలని, ప్రతీవారం కూలీలకు డబ్బులు చెల్లించాలని లేనియెడల పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శివయ్య, ప్రభు, మల్లమ్మ, సునీత, సర్దార్, విజయ స్వామి, రాములు, భద్రయ్య స్వామి, మాణిక్ రెడ్డి, చంద్రయ్య, వినోద, మల్లయ్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వందశాతం లక్ష్యంగా పన్ను వసూలు

నవతెలంగాణ-అమీన్‌పూర్



వందశాతం పన్నుల వసూలే లక్ష్యంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నామని మున్సిపల్ కమిష నర్ జ్యోతి రెడ్డి తెలిపారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకొచ్చి పన్నులు చెల్లిం చాలన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ ఆదేశాలతో మున్సిపాల్టీ పరిధిలో ఉన్న అన్ని వార్డుల్లో వంద శాతం కలెక్షన్ కోసం ఆర్వో, మేనేజర్ బిల్ కలెక్టర్లు ఇంటింటికి తిరిగి పన్నులు వసూలు చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు 72శాతం టాక్స్ కలెక్షన్ వసూలు చేసినట్టు తెలిపారు. ఈనెల చివరి వరకు ఉన్న ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బిల్ కలెక్టర్ ల ద్వారా లేదా ఆన్లైన్ ద్వారా కూడా ఇంటి పన్నును చెల్లించుకోవచ్చు అని తెలిపారు. ఎక్కువ బకాయిలు ఉంటే వారిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలోని వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్సులు ఈనెల చివరి వరకు రెన్యువల్ చేసుకోవాలని కోరారు. ఈనెల చివరి తేదీ వరకు ఉన్న అవకాశాన్ని మున్సిపాలిటీ ప్రజలందరూ వినియోగించుకొని మున్సి పాలిటీ అభివృద్ధికి పాటుప డాలని ప్రజలను కోరారు. ఏదైనా సందేహాలు ఉంటే నేరుగా అమీన్పూర్ మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

గోర్‌భోలీ భాషపై అసెంబ్లీలో తీర్మానం పట్ల హర్షం

నవతెలంగాణ-సంగారెడ్డి



గోర్ భోలీ భాషను 8వ షెడ్యూల్‌లో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల సంగారెడ్డి జిల్లా కేంద్రంలో శుక్రవారం గిరిజన సంఘాల ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచుకున్నారు. ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్న బంజారాలకు దేశవ్యాప్తంగా ఒకే భాష.. ఒకే మాట ఉండాలనే కోరిక నెరవేరడానికి కృషి చేసిన వ్యవసాయ శాఖ కమిషన్ చైర్మెన్ మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్కు.. అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రుల బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ రాంచందర్ నాయక్, కంది మండలం కాంగ్రెస్ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్, మాజీ జెడ్పీటీసీ రాజు రాథోడ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు నర్సింగ్ నాయక్, ఫూల్ సింగ్ నాయక్, సత్యనారాయణ, మూర్తి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జీవిత నాటక ప్రదర్శనను జయప్రదం చేయాలి

- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.. కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-సదాశివపేట



ఏప్రిల్ 2న సదాశివపేట పట్టణంలో జరిగే ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర నాటక ప్రదర్శన (సంఘం శరణం గచ్ఛామి) సంబంధించిన కరపత్రాన్ని సదాశివపేటలోని క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై రూపొందించిన ఈ నాటక ప్రదర్శనకు ప్రజలందరూ పాల్గొని వీక్షించాలన్నారు. అనంతరం సామాజికోద్యమ సీనియర్ నాయకులు ఎం.అనంతయ్య మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన జీవితంలో ఎదుర్కొన్న సమస్యలు, ఇబ్బందులను.. ఆయన చేసిన పోరాటాలు ఈ నాటక ప్రదర్శన ద్వారా కళ్లకు కట్టిన్నట్టుగా అభ్యుదయ ఆర్ట్ అకాడమీ హైదరా బాద్ వారు నాటకంలో ప్రదర్శించనున్నట్టు తెలిపారు. ఏప్రిల్ 2న సాయంత్రం 6 గంటలకు సదాశివపేటలోని ఎస్ గార్డెన్ ఫంక్షన్ (బైపాస్ రోడ్) హాల్లో ఉంటుందన్నారు. అంబేద్కర్ వాదులు, పట్టణ, మండల ప్రజలు, మేధావులు, అభ్యుదయ వాదులు, యువకులు అందరు ఏప్రిల్ 2 సాయంత్రం 6గంటలకు వచ్చి పాల్గొని వీక్షించి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అంబెద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గొంగ్లూరు ప్రభు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి. అశోక్, సీనియర్ న్యాయవాది టీ.దర్శన్, సీనియర్ దళిత నాయకులు లక్ష్మయ్య, బాలరాజ్, గొల్ల ఆంజనేయులు, మోహన్రాజ్ మరియు బీఆర్ఎస్ సదాశివాపేట మండలాధ్యక్షులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పనులు పరిశీలన



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని మాదారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పనులను హౌసింగ్ విభాగం మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ శుక్రవారం పరిశీలించారు. ఇండ్ల పథకానికి గతంలో 216 మంది లబ్ధిదారులకు సంబంధించి ప్రొసీడింగ్స్ రాగా 53 మందికి ఇండ్ల నిర్మాణానికి సాంక్షన్ వచ్చిందని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వాటిలో 13 మంది ఇండ్లు నిర్మించేందుకు ముందుకు వచ్చారని గ్రామస్తులు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఇందిరమ్మ ఇళ్ల పనులకు సంబం ధించిన అంశాలను గ్రామస్తులు అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. హౌసింగ్ ఎండి గౌతమ్ పనులతీరును పరిశీలించారు. ఈ సందర్భంగా హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ ఐఏఎస్ అధికారి గౌతమ్ జిన్నారం ఎంపీడీవో అరుణ రెడ్డి, సంబంధిత విభాగం అధికారులను ఇందిరమ్మ ఇల్ల గ్రౌండింగ్ తదితర విషయాల పై వాకబు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జిన్నారం ఎంపీడీవో అరుణ రెడ్డి పలువురు అధికారులు పాల్గొన్నారు.

వెంకట్ మురళీకృష్ణపై పీడీ యాక్ట్ పెట్టాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



సినీ నిర్మాత వెంకట్ మురళీకృష్ణపై పీడీ యాక్ట్ పెట్టి వెంటనే అరెస్టు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సంగారెడ్డి ఐబిలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు బీరయ్య యాదవ్, అతిమేల మాణిక్, కొండాపురం జగన్, దుర్గాప్రసాద్‌లు మాట్లాడుతూ.. జోగిపేట మాజీ మార్కెట్ కమిటీ చెర్మెన్ పల్లె సంజీవయ్య, వారి కుమారుడు క్రాంతి, వారి సోదరులు బాలయ్య పై హత్యాయత్నం చేసిన సినీ నిర్మాత వెంకట మురళీకృష్ణపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం పట్ల మండిపడ్డారు. రెండ్రోజుల్లో వారిని అరెస్టు చేయకపోతే బహుజన సంఘాల ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో బాధితులు పల్లె సంజీయ్య, వారి కుటు ంబ సభ్యులు, రైతులు,మాజీ జెడ్పిటిసి రాజురాథోడ్, సాయి ఎకుమార్, గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పూల్ సింగ్ నాయక్, సురేష్, ప్రభాకర్, మాణిక్యం, శేఖర్, భరత్‌రాజ్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసన



నవతెలంగాణ-కొండాపూర్

పంజాబ్‌లో పోలీసుల అణచివేత చర్యలకు వ్యతిరేకంగా మండల పరిధిలోని గంగారం, మారేపల్లి గ్రామాల్లో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే.రాజయ్య మాట్లాడుతూ.. పంజాబ్ రాష్ట్రప్రభుత్వం కార్పొరేట్ శక్తులు, కార్పొరేట్ అనుకూల కేంద్ర ప్రభుత్వం ముందు లొంగిపోయిందని విమర్శించారు. సి2ప్లస్50 శాతంతో ఎంఎస్‌పి, రుణమాఫీ వంటి డిమాం డ్లపైనా రైతాంగం ఆందోళనలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. భగవంత్‌సింగ్ మాన్ నేతృత్వంలోని రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు పంజాబ్ పోలీసులు జగ్జీత్ సింగ్ దల్లెవాల్, శ్రవాన్‌సింగ్ పాంధర్‌తో సహా 350 మంది రైతు నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి జైలులో పెట్టారని విమర్శించారు. ఖానౌరి, శంభు సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్న రైతుల గుడారాలను, వేదికలను పోలీసు లు కూల్చివేసి, ట్రాక్టర్లు, ట్రాలీలు, అన్నదాతల యంత్రాలను బలవంతంగా తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులకు గిటుబాటు ధర కల్పించకపోవడంతో దేశంలో ప్రతిరోజూ 31 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం రూ.16 లక్షల కోట్ల కార్పొరేట్ రుణాలను మాఫీ చేసిందని, కానీ ఒక్క రూపాయి కూడా రైతు రుణాన్ని మాఫీ చేయలే దని విమర్శించింది. ఇటువంటి ప్రజా, రైతు వ్యతిరేక విధానాలపై ప్రతీ ఒక్కరూ పోరాటాలకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యద ర్శి ఎం.నర్సింలు, శివయ్య ప్రభు, పాపయ్య, సర్దార్, అంజయ్య రమేష్,రామచంద్రి తదితరులు పాల్గొన్నారు.

భీమ్రా పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లాలోని కంగ్టి మండలం భీమ్రా గ్రామ పంచాయతీ కార్యదర్శి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని.. ఆయన్ను వెంటనే సస్పెండ్ చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బాబురావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ ఏవో పరమేష్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం బాబురావు మాట్లాడుతూ.. భీమ్రా పంచాయతీలో గత పది, పదిహేను ఏండ్ల నుంచి పనిచేస్తున్న కార్మికుల పేర్లు ఆన్లైన్లో నమోదు చేయకుండా కక్షపూరితంగా తనకు నచ్చిన వారి పేర్లను కార్యదర్శి నమోదు చేశారని ఆరోపించారు. ఈ విషయమై గతంలోనే ఎంపీడీఓ, డీఎల్పీఓను కలిశామని.. పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ 20 రోజులైనా ఇప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని మండిపడ్డారు. కార్మికులను ఎవరినీ తీయొద్దని.. తీసిన వారి ప్లేస్‌లో ఎవరిని నియమించొద్దని ప్రభుత్వం చెబుతున్నా భీమ్రా కార్యదర్శి మాత్రం నిబంధనలను తుంగలో తొక్కారన్నారు. కాబట్టి వెంటనే ఆ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మండల వ్యాప్తంగా కార్మికులను ఏకం చేసి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సతీష్, గ్రామపంచాయతీ కార్మికులు విద్యావతి, మాదప్ప తదితరులు పాల్గొన్నారు.

నల్ల పోచమ్మ హుండీ ఆదాయం రూ.6,17,878

నవతెలంగాణ-మనూర్



మండలంలోని బోరంచలో గల నల్ల పోచమ్మ ఆలయ హుండీని శుక్రవారం లెక్కించారు. కాగా హుండీ ఆదాయం మొత్తం రూ.6,17,878 వచ్చినట్టు ఈఓ శివారుద్రప్ప తెలిపారు. 8 నెలల ఆలయ హుండీని దేవాదాయ సూపరింటెండెంట్ శివరాజ్, ఎస్సై శంకరయ్య ఆధ్వర్యంలో లెక్కించారు. కాగా ఆలయ జాతర వచ్చేనెల నుంచి జరుగుతుందన్నారు. జాతర ముగిసిన తరువాత మళ్ళీ హుండీ లెక్కిస్తామన్నారు.కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు.

నేడు జిన్నారం తై బజార్ వేలం పాట

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం గ్రామపంచాయతీకి సంబంధించి తైబజార్ వేలంపాట కార్యక్రమాన్ని నేడు(శనివారం) జిన్నారం గ్రామ ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్టు జిన్నారం గ్రామపంచాయతీ సెక్రటరీ మాణిక్యం తెలిపారు. 2025-26 ఆర్థిక ఏడాదికి గాను ఈ తై బజారు వేలంపాట కార్యక్రమం ఉంటుందన్నారు. మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు వేలం పాట సమావేశానికి హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. వేలం పాటలో పాల్గొనే ఔత్సాహికులు ముందుగా డిపాజిట్ రుసుం చెల్లించాలని, గ్రామ పంచాయతీకి ఎలాంటి బకాయిలు ఉండకూడదని కార్యదర్శి మాణిక్యం సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
3
శనివారం | 29 మార్చి 2025 | www.navatelangana.com

రాజిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నర్సాపూర్

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి శుక్రవారం హైదరాబాదులోని మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. రాజిరెడ్డి జన్మదినం అయినందున రాజిరెడ్డిని మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి శాలువాతో సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివంపేట పీఏసీఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో జిల్లా కలెక్టర్, రెవిన్యూ డివిజనల్ అధికారి, ఆదేశానుసారం ఇంచార్జీ తహసిల్దార్ రమ్యశ్రీ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో ఎండల తాకిడి ఎక్కువగా ఉంటుందని, కార్యాలయానికి వచ్చిన వారికి మంచినీటి కొరత ఏర్పడకుండా ఉండడం కోసమే చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రమేష్, సర్వేయర్ ప్రశాంత్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీకాంత్ గౌడ్, జూనియర్ అసిస్టెంట్ నాగరాణి, రికార్డ్ అసిస్టెంట్ రాజలింగం, రమణ, తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం



నవతెలంగాణ-మనోహరాబాద్

పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికిగాను రూ.1,00,111లు విరాళంగా బీజేపీ నాయకులు నత్తి యాదగిరి ముదిరాజ్ అందజేశారు. తల్లి దండ్రులు జ్ఞాపకార్థం తనవంతు విరాళం అందజేశానని యాదగిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాళ్లకల్ మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు వీరబోయిన నరేష్ ముదిరాజ్, కాళ్లకల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నత్తి మల్లేష్ (కరాటే) ఉట్ల. శ్రీశైలం, పూట్ల. రాజు, రాజు, నత్తి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టు కార్డు ఉద్యమంతో సర్పంచుల నిరసన

- పెండిగు బిల్లులు చెల్లించాలి
- పోస్టు కార్డు ద్వారా సీఎంకు మాజీ సర్పంచుల వినతి
- రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు నత్తి మల్లేష్ ముదిరాజ్



నవతెలంగాణ-మనోహరాబాద్

అందాల పోటీలు హంగు ఆర్భాటాలకు ఖర్చులు పెడుతున్న ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, దేశంలోనే తెలంగాణ పల్లెలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దితే ప్రభుత్వం సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా 16 నెలలుగా సర్పంచులను తీవ్ర మనోవేదనకు గురిచేస్తోందని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప అధ్యక్షుడు కాళ్లకల్ మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర స్థాయి పోస్టు కార్డు ఉద్యమంలో భాగంగా కాళ్లకల్ పట్టణ కేంద్రంలో పోస్టాఫీసు దగ్గర ముఖ్యమంత్రికి పెండింగు బిల్లులు చెల్లించాలని పోస్టు కార్డులు పంపారు. అనేక నిరసనలు, ఉద్యమాలు చేసినా ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి, సర్పంచులను పట్టించుకోక ఆర్థికంగా కుదేలు చేసిందని ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ సర్పంచుల పెండింగు బిల్లులు చెల్లించాలని సర్పంచుల పోస్టుకార్డు ఉద్యమానికి రాష్ట్ర కార్యవర్గం శ్రీకారం చుట్టిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు పేర్కొన్నారు. శాంతియుతంగా చేస్తున్న నిరసన కార్యక్రమాలను పోలీసు వారిచే అణిచివేయడం తగదన్నారు. అక్రమ అరెస్టులకు నిరసనగా పోస్టు కార్డు ద్వారా సర్పంచుల గోస సీఎంకు తెలియజేయడమే లక్ష్యంగా సర్పం చులందరూ పాల్గొన్నట్లు తెలిపారు. అందాల పోటీల కోసం వందల కోట్లు ఖర్చు చేస్తున్న ఈ ప్రభుత్వం సర్పంచుల పెండింగు బిల్లులు ఎందుకు విడుదల చేయడంలేదని అడిగారు. హంగులు, ఆర్భాటాలకు, ప్రకటనల ద్వారా ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని, ఆదర్శవంతంగా గ్రామా లను తీర్చిదిద్దిన సర్పంచులను అరెస్టు చేస్తున్నారని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడి తెలంగాణ సర్పంచుల పెండింగు బిల్లులు వెంటనే విడుదల చేయలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి రాష్ట్రవ్యాప్త ఆందోళనకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే సదస్సులు

- తెలంగాణ రాష్ట్ర అసిస్టెంట్ డైరెక్టర్, డ్రగ్ కంట్రోలర్ పి. వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-నర్సాపూర్

విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇటువంటి సదస్సులు ఎంతో దోహదపడతాయని తెలంగాణ అసిస్టెంట్ డైరెక్టర్, డ్రగ్ కంట్రోలర్ పి.వెంకటేశ్వర్లు అన్నారు. నర్సాపూర్ పట్టణ సమీపంలోని విష్ణు ఫార్మసీ కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహించనున్న ఔషద్ అంతర్జాతీయ సదస్సుకు మొదటి రోజు శుక్రవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. డ్రగ్ డెవలప్మెంట్, ఫార్మలాజికల్ ఎఫెక్ట్ కోసం విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ప్రస్తుత సమాజంలో ఔషధాల ప్రాముఖ్యత సమాజానికి ఎంతో అవసరమని గుర్తు చేశారు. ఇటువంటి సదస్సులను విద్యార్థులు సద్వినియోగపరచుకొని మంచి ఫలితాలు సాధించాలని గుర్తు చేశారు. మరో అతిథిగా ఫౌండర్ మేనేజింగ్ డైరెక్టర్ ఆఫ్ ట్రాన్స్ జెన్ బయో మెడికల్ లిమిటెడ్, కోటేశ్వరరావు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సదస్సుకు వివిధ రాష్ట్రాల నుంచి ఫార్మసీ కళాశాలలకు చెందిన 700 మంది విద్యార్థులు హాజరయ్యారు వీరికి ఔషద్, పోస్టర్ ప్రజెంటేషన్ వంటి పోటీలు నిర్వహించారు. యూ.పీ, ఏ.టి టెస్టులో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థికి పదివేల నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, తోపాటు వివిధ రాష్ట్రాలకు చెందిన ఫార్మసీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చండికామాత ఆలయంలో చోరీకి యత్నం

- సీసీ కెమెరాలు ధ్వంసం



నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని చెంది గ్రామంలోని చండికమాత ఆలయంలో దుండగులు చోరీకి విఫలయత్నం చేశారు. ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని ప్రసిద్ధ చండికమాత ఆలయంలో 27వ తేదిన రాత్రి గుర్తు తెలియని దొంగలు అక్రమంగా తాళం పగులగొట్టి ఆలయంలోకి ప్రవేశించి, గుడిలోని వస్తువులన్ని చిందరవందరగా పడగొట్టారన్నారు. ఆలయంలో ఉన్న సీసీ కెమెరాలను సైతం ధ్వంసం చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఆలయ చైర్మన్‌గా విధులు నిర్వహిస్తున్న అంతిరెడ్డిగారి నర్సారెడ్డి శుక్రవారం ఉదయం ఆలయానికి వెళ్లి చూడగా ఆలయంలో దొంగతనం కోసం దుండగులు యత్నించించినరాని గుర్తించి, గ్రామస్తులకు తెలిపారని, నర్సారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పేద ప్రజల సమస్యల పరిష్కార దిశగా బీఎస్పీ

- బీఎస్పీలో చేరిన మాజీ సర్పంచ్ సింధు రవి.
- బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ కూతాడి నర్సింలు



నవతెలంగాణ-నర్సాపూర్

బీఎస్పీ పేద ప్రజల సమస్యల పరిష్కార దిశగా ముందడుగు వేస్తూ, బడుగు, బలహీన వర్గాల ప్రజల పక్షాన నిలబడుతుందని బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ కూతాడి నర్సింలు అన్నారు. మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సింధు రవి, కూతాడి నర్సింలు సమక్షంలో బీఎస్పీ పార్టీలో చేరారు. సింధు రవికి, కూతాడి నర్సింలు బీఎస్పీ పార్టీ కండువా కప్పి బీఎస్పీలోకి శుక్రవారం ఆహ్వానించారు. ఈ సందర్భంగా కూతాడి నర్సిం లు మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం బీఎస్పీ పనిచేస్తుందన్నారు. అందువల్ల బీఎస్పీ వైపు బడుగు, బలహీన వర్గాల ప్రజలు ముగ్గు చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు స్వామి దాస్, జిల్లా కార్యదర్శి సారా రవి గౌడ్ తదితరులు ఉన్నారు.

దుబార ఖర్చులు చేసి అప్పలపాలు కావద్దు

- ప్రభుత్వం అందిస్తున్న రూ.5లక్షల ఇంటి నిర్మాణానికి సరిపోతుంది
- రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండి గౌతమ్



నవతెలంగాణ-వెల్దుర్తి

ఇంటి నిర్మాణం కోసం దుబారా ఖర్చులు చేసి అప్పుల పాలు కావద్దని ప్రభుత్వం అందిస్తున్న రూ.5లక్షల ఇంటి నిర్మాణానికి సరిపోతుందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండి గౌతమ్ అన్నారు. మండల పరిధి పైలెట్ ప్రాజెక్టు కింద ఎన్నికైన ధర్మారం గ్రామాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. దుబారా ఖర్చులు చేసుకోకుండా ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాల ప్రకారం ఇంటి నిర్మాణం చేపడితే ఐదు లక్షలతో ఇల్లు నిర్మాణం పూర్తవుతుందని దుబారా ఖర్చులు చేసి అప్పుల పాలు కావద్దని ప్రజలకు సూచించారు. రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండి గౌతమ్ మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్, హౌసింగ్ కార్పొరేషన్ పిడి మాణిక్ ప్రసాద్‌తో కలిసి ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సుమారు 86 ఇండ్ల నిర్మాణానికి అనుమతులు రాగా మొత్తం 116 జాగ్రత్తగా చేపట్టాలని ప్రజలకు సూచించారు. అనంతరం పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు గృహ నిర్మాణం కింద ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసి పేదలకు అందిస్తుం దని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో ఉమాదేవి, పలు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లతో డిప్యూటీ తహసిల్దార్ సమావేశం



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ రమ్యశ్రీ ఆధ్వర్యంలో రేషన్ షాప్ డీలర్లతోసమావేశం ఏర్పాటు చేశారు. డిప్యూటీ తహసిల్దార్ మాట్లాడుతూ ఏప్రిల్ నెల నుంచి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ప్రభుత్వం పంపిణీ చేయనుందన్నారు. దొడ్డు రకం బియ్యం రేషన్ డీలర్ల వద్ద ఎంత వరకు నిల్వ ఉన్నదనే సమాచారం తీసుకోవడం కోసం సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ ప్రీతి డీలర్లు నరేందర్, అనురాధ, భాగ్యలక్ష్మి కవిత , రజని, సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శిగా రూపేందర్



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

బీజేపీ అనుబంధ సంస్థ జిల్లా కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా మండలంలోని బి.తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన బండమీది రూపేందర్‌ను శుక్రవారం జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ నియమించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన బి.రూపేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శిగా నియమించినదుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు శ్యామసుందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు కొంగు బంగారం..భర్మస్వామి దేవాలయం

- పిల్లుట్ల గ్రామ శివారులో వెలసిన మహిమగల స్వామి
- స్వామికి మొక్కితే చాలు కోర్కెలు తీరినట్లే తలిస్తే వరాలు ఇచ్చే స్వామి పిల్లుట్ల భర్మస్వామి





నవతెలంగాణ-శివ్వంపేట

దేవుడి దర్శనం చేసుకుని మనం కోర్కెలను తీర్చాలని మొక్కుకుంటాము. ఎక్కడో ఉన్న తిరుపతికి వెళ్లి ఏడుకొండల ఎంకన్న స్వామికి తలనీలాలు సమర్పిస్తుంటాము. కానీ అంతటి మహిమగల దేవుడు మన మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని పిల్లుట్ల గ్రామ శివారులోనే ఉన్నడంటే అతియోశక్తి లేదనే చెప్పాలి. అంటే ఇక్కడ మనం తిరుపతి దేవుణ్ణి తక్కువ చేసి కాదు. అక్కడికి వెల్లోద్దని చెప్పడం లేదు. కానీ భక్తులు తలిస్తే వరాలు ఇచ్చే దేవుడే భర్మస్వామి దేవుడు. భక్తులకు కొంగు బంగారంగా విరాజిల్లుతున్న పిల్లుట్ల భర్మస్వామి దేవుణ్ణి దర్శనం చేసుకుని ఏదైనా కోరిక కోరుకుంటే అది తప్పకుండా నెరవేరుతుందని భక్తుల నమ్మకం. స్వామివారి శక్తి కూడా అలాంటిదే మరి. ఎన్నో వందల ఏండ్ల క్రితం నిర్మించిన పురాతన భర్మస్వామి దేవాలయం ఎన్నో రాష్ట్రాల భక్తుల దర్శనంతో వారి కోర్కెలు తీరి స్వామివారికి భారీగా మొక్కిన కానుకలను చెల్లిస్తుంటారు కూడా. భర్మస్వామి మహిమల గురించి మనం మాటల్లో చెప్పలేమనుకోండి.

ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు

భక్తులు అనుకున్న పనులు జరిగి స్వామికి మొక్కులు చెల్లించుకునేందుకు తెలంగాణ రాష్ట్రంతో పాటు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన భక్తులు ఇక్కడికి అధికంగా వస్తూనే ఉంటారు. పశువులు కొట్టం నుంచి వెళ్లిపోతే అవి దొరికితే నీకు తలుగు చేపిస్తామని స్వామి అని మొక్కి అవి దొరికిన తర్వాత స్వామికి మొక్కులు చెల్లించుకుంటారు. పెండ్లి కానివారు, సంతానం కానివారు స్వామివారికి మొక్కితే నెరవేరుతుందని భక్తుల నమ్మకం.ఇంతటి మహిమ కలిగి పచ్చటి ప్రకృతి అందాల నడుమ వెలసిన పిల్లుట్ల భర్మస్వామి ఆలయాన్ని తప్పకుండ దర్శించుకోవాల్సిందే మరి

దాతల సాయంతో మరింత అభివృద్ధి చేస్తాం

పిల్లి శివకుమార్, ఆలయ కమిటీ చైర్మన్



పిల్లుట్ల భర్మస్వామి ఆలయాన్ని దాతల సహాయంతో మరింత అభివృద్ధి చేస్తాం. కమిటీ సభ్యులు, గ్రామస్తుల సహకారంతో ఉగాది పర్వదినం రోజున అంగరంగ వైభవంగా స్వామివారి రథోత్సవం, అన్నదానం, జాతర ఉత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రానియ్యం, కార్యక్రమాన్ని కన్నుల పండగగా నిర్వహించుకోంటున్నారు.

ఫోక్‌సాంగ్ సీడీ ఆవిష్కరించిన మాజీ జెడ్పీటీసీ



నవతెలంగాణ-శివ్వంపేట

నర్సాపూర్ పట్టణానికి చెందిన ప్రజా గాయకుడు, జర్నలిస్ట్ శ్రీశైలం రూపొందించిన ఫోక్‌సాంగ్ సీడీని జిల్లా పరిషత్ మాజీ ఆర్థిక ప్రణాళిక సంఘం సభ్యులు, మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త శుక్రవారం శివ్వంపేటలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేష్ గుప్త మాట్లాడుతూ పల్లె సంస్కృతి, సాంప్రదాయాలను కళ్ళకు కట్టినట్లుగా, తెలంగాణ యాస, భాషను రుచి చూపించినట్లుగా ఫోక్ సాంగ్‌ను రూపొందించడం అభినందనీయమని, అందుకు గాయకుడు శ్రీశైలంను మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు హంసాన్ పల్లి నర్సింహా రెడ్డి, మండల సీనియర్ నాయకులు బాసంపల్లి రామ గౌడ్, బాసంపల్లి పోచగౌడ్, మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, వంజరి కొండల్, మాజీ ఉపసర్పంచ్ పద్మవెంకటేష్, గ్రామకమిటీ అధ్యక్షులు లక్ష్మీనర్సయ్య, బాసంపల్లి కృష్ణగౌడ్, జంగం సురేష్, బిజిలిపురం కృష్ణ, బాసంపల్లి సుదర్శన్ గౌడ్, కోవూరి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవ కమిటీ సభ్యునిగా కమలాకర్



నవతెలంగాణ-మద్దూరు

తెలంగాణ సాయిధ పోరాట తొలి అమరుడైన దొడ్డి కొమరయ్య జయంతిని ఏప్రిల్ 3న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు పదిమంది సభ్యులతో ఓ కమిటీని వేసింది ఆ కమిటీలో మండలంలోని రేబర్తి గ్రామానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నాయకుడు డాక్టర్ జంగిటి కమలాకర్‌ను దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవ రాష్ట్ర కమిటీ సభ్యునిగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ.. దొడ్డి కొమరయ్య, ఉత్సవ కమిటీలో స్థానం కల్పించి నందుకు కుర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, బీసీ సంక్షేమ సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు.

31న తైబజార్ వేలం..

- ఆలయ కమిటీ చైర్మన్ జెల్లా ప్రభాకర్

నవతెలంగాణ-బెజ్జంకి



నవతెలంగాణ-బెజ్జంకి

ఏప్రిల్ 4 నుంచి 20 వరకు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ జెల్లా ప్రభాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి యేటా నిర్వహించనున్న జాతర తైబజార్ వేలం ఈ నెల 31న గ్రామ పంచాయతీ కార్యాలయ అవరణం వద్ద నిర్వహించనున్నామని, ఆసక్తి గలవారు రూ.5 వేలు దరవాతుగా చెల్లించి వేలంలో పాల్గొనాలని జెల్లా ప్రభాకర్ తెలిపారు.

మల్లన్న హుండీ ఆదాయం రూ. 1.11 కోట్లు

- 21 రోజుల్లో రూ.1,11,96,965

నవతెలంగాణ-కొమురవెల్లి: కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో శుక్రవారం ఆలయ ఈవో కే.రామాంజనేయులు ఆధ్వర్యంలో హుండీల్లోని కానుకలను లెక్కించారు. 21 రోజుల్లో మొత్తం రూ.1,11,96,965 నగదు, 112 గ్రాముల బంగారు మిశ్రమం, 9 కిలోల 200 గ్రా వెండి మిశ్రమం, 24 విదేశీ కరెన్సీ నోట్లు, 20 క్వింటాళ్ల బియ్యం సమకూరినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. పరిశీలకులుగా మెదక్ అసిస్టెంట్ కమిషనర్ ఏ. చంద్రశేఖర్ రాగ శివరామకృష్ణ భజన మండలి సేవా సమితి సభ్యులు కానుకలను లెక్కించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో బుద్ధి శ్రీనివాస్ ఆలయ పాలకమండలి సభ్యులు, ఆలయ అర్చకులు, పర్యవేక్షకులు శ్రీరాములు, సురేందర్, ఆలయ అధికారులు, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆన్‌లైన్ బెట్టింగ్‌ల జోలికి వెళ్లొద్దు



నవతెలంగాణ-పాపన్నపేట

ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, గేమ్‌ల జోలికి వెళ్ళి అందమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐపీఎల్ మ్యాచ్‌లు జరుగుతున్న వేళ ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు పాల్పడి, ఆర్థికంగా నష్ట పోవద్దన్నారు. అలాగే ఆన్‌లైన్ గేమ్స్ కూడా ప్రమాదకరమన్నారు. యువత తెలిసీ, తెలియక ఆన్‌లైన్ బెట్టింగ్‌ల జోలికి వెళ్ళి, నష్టపోయి, చివరకు దిక్కుతోచని పరిస్థితి లో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఆన్‌లైన్ మోసాలకు, బెట్టింగ్‌లకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

అంత్యక్రియలకు మాజీ సర్పంచ్ సహకారం



నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని చెన్నాపూర్ గ్రామంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌తో మృతి చెందిన సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి అంత్యక్రియలు శుక్రవారం నిర్వహించారు. అంత్యక్రియలకు అవసరమైన ఆర్థిక సహకారాన్ని తాజామాజీ సర్పంచ్ బోల్ల భారతి బిక్షపతి అందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ భారతి బిక్షపతి మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే సుధాకర్ రెడ్డి ప్రమాదంలో మరణించడం బాధాకరమని, ఆయన కుటుంబానికి అండగా ఉంటామన్నారు. సుధాకర్ రెడ్డి మొత్తం అంత్యక్రియలకు సహకారం అందించిన మాజీ సర్పంచ్ భారతి బిక్షపతి దంపతులకు చెన్నాపూర్ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు యుద్ధంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బోల్ల ఆంజనేయులు, మల్లేశం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని శిక్షించాలి



నవతెలంగాణ-కొండపాక

మండలంలోని దమ్మక్కపల్లిలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని శిక్షించాలని దళిత సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు బాకీ చంద్రభాను డిమాండ్ చేశారు. మండలంలోని దుద్దెడలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ విగ్రహ విధ్వంసాన్ని తీవ్రంగా ఖండించారు. ఇది చట్ట విరుద్ధమైన చర్యగా భావించాలని డిమాండ్ చేశారు. ఆ వ్యక్తి పైన చట్టపరమైన శాఖా పరమైన చర్యలను తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నరేందర్, మహేష్ బాబు,వర కుమార్, శ్రావణ్ , లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు

నవతెలంగాణ-మిరుదొడ్డి

పల్లెలు పట్టణాలుగా మారాలని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలోని రామాలయం గుడివద్ద సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుబ్బాక నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి గ్రామాన్ని మంచి మార్గాన్ని ఎంచుకునే విధంగా కృషి చేస్తామన్నారు. నియోజవర్గంలోని ప్రతి గ్రామానికి సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కిష్టయ్య, నర్సింలు మాజీ ఎంపీపీ నోంందర్ రెడ్డి, నిరుటి రాజు, అర్జత్ మత్త సత్యనారాయణ, వంజరి మల్లేశం, ఎండి నాగులుపాల్గొన్నారు.



మాజీ మున్సిపల్ చైర్మన్ భాస్కర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-గజ్వేల్

సిద్దిపేట జిల్లా గజ్వేల్, ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మెన్ భాస్కర్ మాతృమూర్తి ఇటీవల స్వర్గస్థురలైనారు. ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి శుక్రవారం గాడిపల్లి భాస్కర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట
శనివారం | 29 మార్చి 2025 | www.navatelangana.com

స్కావెంజర్ల వేతనాలు వెంటనే చెల్లించాలి

- టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిట్యాల విజయేందర్ రెడ్డి, సుంచు సరేందర్



నవతెలంగాణ-సిద్దిపేట

పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్ల వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిట్యాల విజయేందర్ రెడ్డి, సుంచు నరేందర్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం డీఈవో శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో పరిశుభ్రత కోసం ప్రభుత్వం సెప్టెంబర్ మాసంలో స్కావెంజర్లను నియమించిందని, సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ మాసాలకు సంబంధించిన వేతనాలను విడుదల చేసిందని, డిసెంబర్ మాసం నుండి వేతనాలు రాక స్కావెంజర్లు ఇబ్బందులకు గురవుతున్నారనీ, వెంటనే ప్రభుత్వం స్కావెంజర్ల వేతనాలకు సంబంధించిన నిధులు విడుదల చేయాలని, సామాజిక కుల గణన సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సిసిఎల్‌లు మంజూరు చేయాలని, ఎస్ఎస్‌సి 2024 సంవత్సర మూల్యాంకన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలని, ఎస్ఎస్‌సి 2025 మూల్యాంకన కేంద్రంలో సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగుడిని శిక్షించాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాలకిషన్



నవతెలంగాణ-కొమురవెల్లి

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగుడిని పోలీసులు వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాలకిషన్ డిమాండ్ చేస్తూ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం ధమక్కపల్లిలో గ్రామానికి చెందిన జింక తిరుపతి అనే వ్యక్తి విగ్రహ గద్దెపై కూర్చొని అంబేద్కర్ విగ్రహ చెయ్యిని ధ్వంసం చేయడం దారుణమైన చర్య అని ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీసు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనను మేధావులు, దళిత సామాజిక సంఘాలు ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు

సన్న బియ్యాన్ని మాత్రమే పంపిణీ చేయాలి

నవతెలంగాణ-నంగునూరు

ప్రజా పంపిణీ ద్వారా సరఫరా చేస్తున్న రేషన్ షాపుల్లో రేషన్ డీలర్లు కేవలం సన్న బియ్యం మాత్రమే పంపిణీ చేయాలని తహసీల్దార్ జి.సరిత ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉగాది పండుగ పర్వదినం సందర్భంగా మార్చి 30 నుంచి సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. గత నెల సిలక్ ఉన్న దొడ్డు బియ్యం లబ్దిదారులకు పంపిణీ చేయరాదని ఆదేశించారు. కేవలం సన్న బియ్యం మాత్రమే పంపిణీ చేయాలని కోరారు.

మండలానికి ఎంపీడీవో, ఎంపీవోల నియామకం

నవతెలంగాణ-మద్దూరు

ధూల్మిట్ట మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా మద్దూరు ఎంపీఓ వీరారాజును ధూల్మిట్ట ఎంపీవోగా మద్దూరు గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లు, నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు మద్దూరు ఎంపీడీవో రామ్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.

మృతుని కుటుంబానికి సీపీఐ(ఎం) ఆర్థిక సాయం



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం శభాష్ గూడెం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన భీమనపల్లి గణేష్ గురువారం అకస్మాత్తుగా గుండె పోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) గ్రామ కమిటి సభ్యులు శుక్రవారం మృతుని కుటుంబానికి ప్రగాఢసానుభూతి తెలిపారు. అనంతరం గ్రామ పార్టీ శాఖ తరపున ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటి సభ్యులు నాగపురి కనకయ్య,గ్రామ శాఖ కార్యదర్శి దండ్ల రమేశ్ నాయకులు గందాల బాలు, దాసరి కనకయ్య, ప్రకాష్, సురేష్, సంపత్,కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో పాలిటెక్నిక్ ఫ్రీ కోచింగ్



నవతెలంగాణ-సిద్దిపేట

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ పరీక్ష రాసే విద్యార్థులకు ఫ్రీ కోచింగ్ తరగతులు నిర్వహిస్తున్నామని ఏబీవీపీ నగర కార్యదర్శి పరశురామ్ తెలిపారు. శుక్రవారం స్థానిక సంజీవని పారామెడికల్ జూనియర్ కళాశాలలో ఆయన మాట్లాడుతూ.. ఈ పాలీసెట్ ఎంట్రెన్స్ ఫ్రీ కోచింగ్ తరగతులు స్థానిక సంజీవని పారామెడికల్ జూనియర్ కళాశాలలో నిర్వహించచున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 15 నుంచి ప్రారంభమవుతాయని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జులు అనీష్, సాయి శంకర్, నగర కార్యవర్గ సభ్యుడు శివ, ధనుష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లుపల్లిలో క్రికెట్ టోర్నమెంట్

- యువకులు సకాలంలో హాజరు కావలి
- ఎంఎస్ఆర్ వ్యవస్థాపకులు మేకల నాగరాజు



నవతెలంగాణ-మిరుదొడ్డి

ఈనెల 29, 30 తేదీల్లో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని మల్లుపల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తునట్లు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు, ఎంఎస్ఆర్ వ్యవస్థాపకులు మేకల నాగరాజు తెలిపారు. మల్లుపల్లి గ్రామ క్రీడాకారులు సకాలంలో హాజరై టీములను ఇవ్వాలని తెలిపారు. విన్నర్ రూ.5వేలు. రన్నర్స్ రూ.2500 లను బహుమతి ప్రధానం ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామంలోని యువకులు క్రీడాకారులు క్రీడల్లో పాల్గొని విజయం సాధించాలన్నారు ఆయన వెంట చిటుకుల లక్ష్మారెడ్డి, కర్ణాకర్ రెడ్డి, పూడూరి నవీన్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

పండుగల సందర్భంగా సెలవు ఇవ్వండి



నవతెలంగాణ-సిద్ధిపేట

ఈనెల 30న ఉగాది, 31న రంజాన్ పండుగ సందర్భంగా రెండు రోజులు సెలవు ఇవ్వాలని ఇంటర్ పరీక్ష మూల్యాంకన క్యాంపు కేంద్రంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డికి లెక్చరర్‌లు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా లెక్చరర్‌లు మాట్లాడుతూ.. రెండు రోజులు పండుగ సందర్భంగా క్యాంపు కేంద్రంకు సెలవు ఇవ్వాలని కోరారు.

నవోదయకు సెయింట్ ఆన్స్ విద్యార్థి ఎంపిక



నవతెలంగాణ-కొండపాక

కుకునూరుపల్లి మండల కేంద్రంలోని సెయింట్ ఆన్స్ హై స్కూల్‌లో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థి చొప్పదండి హరిహరన్ నవోదయ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చంటి, ప్రిన్సిపల్ సరోజినీ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థితో పాటు వారి తల్లిదండ్రులులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

ఆలయ నిర్మాణానికి విరాళం



నవతెలంగాణ-నంగునూరు

మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఎల్లమ్మ తల్లి ఆలయానికి ఘనపూర్ గ్రామానికి చెందిన రాగుల మల్లేశం 51 వేల విరాళం అందించారు. శుక్రవారం హైదరాబాద్‌లో నంగునూరు మండల కేంద్రానికి చెందిన గౌడ సంఘం నాయకులు ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి మాట్లాడారు. నంగునూరు గౌడ సంఘం ఆధ్వర్యంలో పెద్ద తాళ్ళల్లో నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయానికి రాగుల మల్లేశం (ఘనపూర్ మల్లన్న) తన వంతు సహాయంగా రూ.51వేలు చందా రాసి చెక్కును సంఘం సభ్యులకు అందజేశారు. మల్లన్నకు రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుతూ ధన్యవాదములు తెలిపారు.

బాధితునికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ఆపన్న హస్తంగా సీఎం సహాయ నిధి పనిచేస్తుందని గజ్వేల్ మండలం కొలుగూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ గొడుగు జ్యోతి స్వామి అన్నారు. శుక్రవారం గ్రామానికి చెందిన భాగాగౌని స్వామి గౌడ్ కు రూ.18 వేల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే హరీశ్ అన్న సహకారంతో కొల్గురు గ్రామానికి చెందిన బాగగౌని స్వామి గౌడ్ చెక్కు మంజూరు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నరేష్ గౌడ్, గ్రామ ప్రజలు కొలిల్చేమి అంజగౌడ్, పాల్గొన్నారు.



మంత్రే మా అండ..మీరేం చేస్తారు..?

- ఇష్టం వచ్చినట్టు సీసీ రోడ్లు పోస్తాం
- మమ్మల్ని ఎవరు అడగొద్దు..!
- వార్తలు రాస్తే భయమా
- మీడియా మిత్రులతో దురుసు ప్రవర్తన..!
- అన్ని ఊర్లలో మాకే తీర్మానం..!
- ఓ కాంగ్రెస్ నాయకుడు హితవు..!



నవతెలంగాణ-అక్కన్నపేట

తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి, అలుపెరుగని పోరాటం చేసి బహుజన వర్గాల బంధువైనటువంటి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నుంచి గెలుపొందడంతో బహుజన వర్గాల ప్రజలంతా ఎంతో సంతోషించారు. నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆశపడ్డారు. అత్యధిక మెజారిటీతో ఉద్యమ వీరుడికి పట్టం కట్టారు. ప్రజల ఆకాంక్ష మేరకే, కాంగ్రెస్ అధిష్టానం పొన్నం ప్రభాకర్‌ను గుర్తించి మంత్రి పదవి కట్టబెట్టింది. దీంతో 75 ఏళ్ల హుస్నాబాద్ కల సాకారమయి, ప్రభాకరన్నకు బీసీ, రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు కట్టబెట్టింది. దీంతో ప్రజలంతా హుస్నాబాద్ దశ దిశ మారుతుందని భావించారు. ప్రజలు అనుకున్నట్టుగానే ఎన్నో అభివృద్ధి పనులు తీసుకువస్తూ హుస్నాబాద్‌ను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారు.. రాష్ట్రంలోనే హుస్నాబాద్ అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉండాలని, పొన్నం ప్రభాకర్ భావిస్తే ఆయన కింద ఉండే కొంతమంది అనుచరులు మాత్రం, చెడ్డ పేరు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు. సీసీ రోడ్ నిర్మాణాల్లో అవకతవకలు చేస్తూ, నాణ్యత ప్రమాణాలు లేకుండా రోడ్లు నిర్మిస్తున్నారు. ఇది ఏంటని ప్రశ్నించిన వారిని బెదిరింపులకు గురి చేస్తూ, చివరికి మీడియా వారు అడిగిన మీరు ఏమైనా రాసుకోండి మా మంత్రి ఉన్నాడంటూ, మాట్లాడడం గమనార్హం.

పూర్తి వివరాల్లోకి వెళ్తే..

అక్కన్నపేట మండలంలోని ఒక కాంగ్రెస్ లీడర్ సీసీ రోడ్ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు లేకుండా చేస్తూ, ప్రజల నుంచి విమర్శలు ఎదుర్కొంటున్నాడు. ఇప్పటికే ఆయన పలు గ్రామంలో సీసీ రోడ్లన్నీ పూర్తి చేసి, మిగతా గ్రామాల్లో కూడా మంత్రి తీర్మానం ఇచ్చాడంటూ ప్రచారం చేస్తూ కాంట్రాక్ట్ పనులు చేపడుతూ వస్తున్నాడు. తాజాగా ఆ వ్యక్తి కేశవాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనుల కోసం ఇసుకను కాకుండా పూర్తిగా మొరమునే డంప్ చేసి పనులకు వాడే ప్రయత్నం చేయడంతో అక్కడి గ్రామస్తులు, మాజీ సర్పంచ్ రాజేశం అడ్డుకున్నారు. కేవలం ఈ రోడ్డు పనులే కాకుండా ఆయన చేసిన సీసీ రోడ్డు పనులన్నీ ఇలాగే ఉన్నాయని ఆరోపించారు. దీనిపై మంత్రి దృష్టి పెట్టి, అభివృద్ధి పనులు సక్రమంగా జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారన్నారు.

నాణ్యత లేని సీసీ రోడ్లు

బొమ్మగాని రాజేశం, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు, అక్కన్నపేట.



ఎన్నడూ లేని విధంగా హుస్నాబాద్‌కు పొన్నం ప్రభాకర్‌తో మంత్రి పదవి సాకారం అయింది. ఎన్నో అభివృద్ధి పనులు వస్తున్నా కానీ, కింది స్థాయిలో ఉండే నాయకులు అవకతవకలు చేస్తూ నాణ్యత లేకుండా సీసీ రోడ్లు పోస్తున్నారని ఆరోపించారు. కేశవాపూర్‌లో సీసీ రోడ్ నిర్మాణం కోసం ఇసుకను కాకుండా పూర్తిగా మొరం మట్టిని సేకరించారన్నారు. మంత్రి అభివృద్ధి కోసం పాటుపడితే కిందిస్థాయిలో ఉండే నాయకులు ఇలా అభివృద్ధిని కాలదన్నేలా పనులు చేయడం దారుణమని విమర్శించారు. దీనిపై ఏఈ, డిఈలు కూడా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

అంబేద్కర్ విగ్రహ విధ్వంసంపై విచారణ

నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం దమ్మక్కపల్లిలో అంబేద్కర్ విగ్రహ విధ్వంస సంఘటనపై గజ్వేల్ ఏసీపీ పురుషోత్తంరెడ్డి శుక్రవారం విచారణ చేపట్టారు. గ్రామంలో సంఘటన స్థలం వద్ద గ్రామస్తులతో మాట్లాడి వివరాలు సేకరించారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నాడు. సీఐ లతీఫ్ కుకునూరుపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



యాసంగి వరి కొనుగోలు ప్రక్రియకు సన్నద్ధం కావాలి



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సన్నద్ధం కావాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియకి సంబంధించి అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 419 వరి ధాన్య కేంద్రాల్లో తాలు తీసే యంత్రాలు, తేమశాతం కొలిచే యంత్రాలు, కాంటాలు, టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, తాగునీటి వసతి, ఎలక్ట్రిసిటీ సౌకర్యం ఇతరత్రా అన్ని సౌకర్యాలను సమకూర్చుకొని ఏప్రిల్ మొదటి వారం నుంచి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని తెలిపారు. ఈ యాసంగిలో 419 అన్ని కేంద్రాల్లో సన్నరకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దొడ్డు రకం కాకుండా సన్న రకం ధాన్యాలను కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో దొడ్డు రకం సన్నరకం ఎన్ని ఎకరాల్లో వేశారు..? ఎప్పుడు హార్వెస్టింగ్ చేస్తారనే విషయాలకై సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. తేమశాతం రాగానే వెంటనే గన్నిల్లో లోడ్ చేసి వివిధ గోదాములకు తరలించేందుకు సరిపడినన్నీ లారీల ను అందుబాటులో ఉంచుకోవాలని ట్రాన్స్పోర్ట్ కాంటాక్ట్ లకు తెలిపారు. కేంద్రాల్లో ఎలాంటి ఇల్లీగల్ యాక్టివిటీస్ జరగకుండా చూసుకోవాలని పోలీసు అధికారులకు తెలిపారు. అన్ని కేంద్రాల్లో కాంటాలను చెక్ చేయాలని లీగల్ మెథడ్ మెథడాలజీ అధికారులకు తెలిపారు. అకాల వర్షాలు, రాళ్ల వానలు బారిన పడకుండా కేంద్రాల్లో తేమశాతం రాగానే వెంటనే లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సెంటర్ అధికారు లకు వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేస్తే రెండు నుంచి మూడు రోజుల్లోపు రైతుల అకౌం ట్లో డబ్బులు జమవుతాయని తెలిపారు. జిల్లాలో బ్యాంకులలో ధాన్యం కొనుగోలు డబ్బులు జమలో ఇతరత్రా సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని ఎల్డీఎంకి తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరిగేందుకు అందరు అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ జయదేవ్ ఆర్య, జిల్లా సివిల్ సప్లై అధకారి తనుజ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా విద్యాసంస్థల ఫ్లెక్సీల హల్చల్

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బత్తుల అభిషేక్ భాను



నవతెలంగాణ-సిద్ధి పేట

పట్టణంలో రాయల్ పార్క్ స్కూల్ అనే ఒక విద్యాసంస్థ ఎలాంటి పర్మిషన్లు లేకుండా, విచ్చలవిడిగా పట్టణ వ్యాప్తంగా ముందస్తు ప్రచారం చేస్తూ ఫ్లెక్సీలు వేసారని విద్యార్థుల తల్లిదండ్రు లు ఆ సంస్థ గురించి తెలుసుకున్న తర్వాతనే అడ్మిషన్లు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అభిషేక భాను కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఆ స్కూల్ గురించి ఎంఈఓను అడగగా, ఆ విద్య సంస్థకు ఎలాంటి పర్మిషన్ లేదని, అసలు స్కూల్ ఎక్కడ పెట్టారో తెలియదని ఎంఈఓ సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. ఫ్లెక్సీలను తొలగించినట్లు తెలిపారు. అనేక కార్పొరేట్ విద్యాసంస్థలు ముందస్తుగా అడ్మిషన్ల పేరుతో ప్రచారం చేస్తున్నారని, విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలల్లో చేర్పించే ముందు అనుమతులు ఉన్నాయా, ప్రత్యేక భవనం ఉందా, ఇతర అంశాల గురించి తెలుసుకోవాలని, విద్యాశాఖ అధికారులు కూడా ఈ ప్రచారాలపై నిఘా పెట్టాలని కోరారు. అనుమతులు లేకుండా ప్రచారం చేస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని, లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నవదీప్, సాయి శ్రీనాథ్, భరత్, పాల్గొన్నారు.

నిర్వాసితులపై చిత్తశుద్ధి లేని అధికార, ప్రతిపక్ష పార్టీలు

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి



నవతెలంగాణ-గజ్వేల్

అసెంబ్లీ సమావేశాలలో నిర్వాసితులకు సంబంధించి బడ్జెట్ కేటాయింపులు ఉంటాయని ఆశించిన నిర్వాసితుల ఆశలు అడియాసలే అయ్యాయని దీనితో మల్లన్న సాగర్ నిర్వాసితులపై అధికార ప్రతిపక్ష పార్టీలకు చిత్తశుద్ధి లేదని అర్థమవుతుందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో సిద్దిపేట జిల్లాలోని మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టు నిర్వాసితుల పెండింగ్ నష్ట పరిహారాలు, ప్యాకేజీలు, కాలనీలలో మౌలిక వసతుల కోసం బడ్జెట్ సమావేశాలలో నిధులు కేటాయించాలని పలు పార్టీలు, ప్రజా సంఘాలు కోరినాయి. అసెంబ్లీ సమావేశాలలో నిర్వాసితుల పక్షాన మాట్లాడడంలో వారిని ఆదుకోవడానికి నిధులు కేటాయించడంలో గాని అధికార పార్టీతో సహ ప్రతిపక్ష పార్టీలు సైతం విఫలమయ్యాయని అన్నారు. ఇప్పటికైనా అధికారంలో ఉన్న ప్రభుత్వం జోక్యం చేసుకొని నిర్వాసితుల పక్షాన నిధులు విడుదల చేసి వారిని ఆదుకోవాలని లేనిపక్షంలో రాజకీయాలకతీతంగా నిర్వాసితులు పోరాడి సాధించుకుంటామని హెచ్చరించారు.

తగ్గిన హుస్నాబాద్ వారసంత టెండర్ వేలం





నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ పట్టణం అభివృద్ధి చెందుతుంటే హుస్నాబాద్‌లో ప్రతి శుక్రవారం జరిగే వారసంత టెండర్ వేలం మాత్రం తగ్గుతుంది. శుక్రవారం హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మల్లికార్జున గౌడ్ సమక్షంలో శుక్రవారం వారసంతో వేలం టెండర్ వేశారు. మూడుసార్లు హుస్నాబాద్ వారసంత వేలాన్ని అధికారులు నిర్వహించినప్పటికీ మూడుసార్లు వాయిదా పడింది. వేలంలో టెండర్ దారులు పాల్గొన్నప్పటికీ గతంలో వేసిన టెండర్ వేలం నష్టం వచ్చిందని వేలంలో పాల్గొనలేదు. అధికారులు టెండర్ వేలన్ని తగ్గించి వేయడం తో రూ.92 లక్షల 20 వేల 667 ఐలేని కిషన్ రెడ్డి కాంట్రాక్టర్ దక్కించు కున్నాడు. గత ఏడాది రూ.1 27 లక్షల టెండర్ వేలం జరిగింది. ఈ ఏడాది మా త్రం రూ.92 లక్షల కు టెండర్ వేశారు. గత ఏడాదితో పోలిస్తే మున్సిపల్ కు రూ. 34 లక్షల రూపాయల ఆదాయం తగ్గింది. ఏది ఏమైనప్పటికీ హుస్నాబాద్ అభివృద్ధి చెందుతుంటే మున్సిపల్ వారసంత వేలం తగ్గడంపై పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి.

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ వారసంత రూ.కోటి 27 లక్షలకు పలికితే ఈ ఏడాది కాంట్రాక్టర్లు సిండికేట్‌గా ఏర్పడి రూ.92 లక్షలకు వేలం వేశారని , వెంటనే హుస్నాబాద్ వారసంత టెండర్‌ను రద్ద చేయాలని సీపీఐ(ఎం) నాయకులు గుగులోతు శివరాజ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అక్షరాల టెండర్ దారులు సిండికేట్ అయి మున్సిపల్ ఆదాయం గండి కొడుతున్నారన్నారు. హుస్నా బాద్ ప్రాంతం అభివృద్ధి చెందుతే వేలంపాట ఎక్కువగా రావాలి తప్ప రూ. 34 లక్షల ఏలా తగ్గిందన్నారు. టెండర్ దారులు కుమ్మక్కైనట్టు కండ్ల కట్టినట్టు కనబడు తుందన్నారు. ప్రతి శుక్రవారం వారసంత టెండర్‌కు లక్షలలో ఆదాయం వస్తున్న కూడా టెండర్దారులు ఎందుకు వేలం తగ్గిస్తున్నారని అన్నారు. స్పెషల్ ఆఫీసర్ పాలనలో అధికారులు కూడా నిమిత్త మాత్రంగా వాయిదా వేయడం తప్ప నాలుగో సారికి వేలంపాట జరగడం విడ్డూరంగా ఉందన్నారు. ఇట్టి టెండర్ ప్రక్రియను రద్దుచేసి స్పెషల్ ఆఫీసర్ అయిన అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్ జోక్యం చేసుకొని మున్సిపల్ ఆదాయానికి అభివృద్ధి చెందేటట్టు చొరవ చూపాలని సీపీఐ(ఎం) నాయకులు గుగులోతు శివరాజ్ మాండ్ చేశారు.

శ్రీ చైతన్య స్కూల్‌ను సీజ్ చేయాలి

- ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట ధర్నా



నవతెలంగాణ-చేర్యాల

ప్రభుత్వ అనుమతి లేకుండా నడుపుతున్న చేర్యాల పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్‌ను వెంటనే సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ పాఠశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూ.. శుభోదయ పాఠశాలలోనే ఎలాంటి పర్మిషన్ లేకుండా శ్రీ చైతన్య స్కూల్ అని అడ్మిషన్లు చేస్తున్నారని ఆరోపించారు. శ్రీ చైతన్యపై విద్యాశాఖ అధికారులకు అనేక సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఏవైనా సర్టిఫికెట్‌లు అవసరమైతే శుభోదయ పాఠశాల పేరుతో ఇస్తున్నారన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు అడ్వాన్స్ టెస్ట్ పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరానికి ముందస్తుగా పుస్తకాలను ఇప్పుడే కొనుగోలు చేయాలని విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. శుభోదయ పాఠశాలలో అక్రమంగా ఎలాంటి పర్మిషన్లు లేకుండా శ్రీ చైతన్య పేరుతో అడ్మిషన్లు చేస్తూ నాన్ క్వాలిఫైడ్ వారితో అడ్వాన్స్ టెస్ట్ క్లాసులు బోధిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలపై జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు రాకేష్, సంజు, శివ, రాజు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల సేవలు వెలకట్టలేనివి

- ప్రభుత్వ పథకాల అమలులో పేద ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత
- డీసీసీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

సామాజిక సేవలో ఆర్యవైశ్యుల సేవలు వెలకట్టలేనివని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం గజ్వేల్ ఆధ్వర్యంలో అధ్యక్షులు జగ్గయ్యగారి శేఖర్ గుప్త మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్ లతో కలిసి అంగడిపేట హనుమాన్ క్షేత్రం వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వేసవి కాలంలో చలివేంద్రాలు, అమావాస్య అన్నదానం, అంబలి పంపిణీ తదితర నిర్వహిస్తున్న వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు అభినందనీయులని ప్రశంసించారు. ముఖ్యంగా గజ్వేల్ ఆర్యవైశ్యులు సామాజిక సేవలో కాకుండా రాజకీయాల్లో మరింత రాణించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల అమలులో పేద ఆర్యవైశ్యులకు తప్పకుండా ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య గుప్త, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి సిద్ధి నవీన్ గుప్త, నాచగిరి ట్రస్ట్ బోర్డ్ మాజీ డైరెక్టర్ సత్యనారాయణ గుప్త, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య గుప్త,పాల్గొన్నారు.



పశువులను దొంగిలించిన నిందితుల అరెస్టు



నవతెలంగాణ-దుబ్బాక

జల్సాలకు అలవాటు పడిన ముగ్గురు యువకులు వ్యవసాయ బావుల వద్ద కట్టేసిన పశువులను దొంగిలించి, అంగళ్లలో విక్రయిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను శుక్రవారం దుబ్బాకలోని సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఐ పీ.శ్రీనివాస్ వెల్లడించారు. ఈనెల 19, 24న దుబ్బాక మండల పరిధిలోని రాజక్కపేట, అప్పనపల్లి గ్రామాల్లో ఒక ఎద్దు, ఆవు దొంగిలించబడిందంటూ బాధితుల నుంచి పోలీసులకు ఫిర్యాదు అందగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ ఫుటేజీలను పరిశీలించారు. జల్సాలకు అలవాటైన దుబ్బాక పట్టణానికి చెందిన శ్రావణ్, మహేష్‌లు వ్యవసాయ పొలాల వద్ద కట్టివేసిన ఆవు, ఎద్దులను రాత్రిపూట ఓ టాటా ఏస్ వాహనంలో దొంగతనంగా ఎక్కించి చెల్లాపూర్ శివారులోని ఓ రహస్య ప్రదేశంలో కట్టివేసి ఉంచేవారు. వీరికి చెల్లాపూర్ కు చెందిన నవీన్, మరొకరు సహాయపడ్డారు. ఈ పశువులను పలు అంగళ్లలో అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా గుర్తించిన పోలీసులు ముగ్గురు యువకులను అరెస్టు చేసి పశువులతో పాటు టాటా ఏస్ వాహనాన్ని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించామన్నారు.ఈ సమావేశంలో ఎస్ఐ వీ.గంగరాజు ,కానిస్టేబుల్లు రాంజీ,అఫ్రోజ్ లు ఉన్నారు.

ఆర్టీఏ మెంబర్‌గా జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు



నవతెలంగాణ-సిద్ది పేట

సిద్దిపేట జిల్లా ఆర్టీఏ (రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ) మెంబెర్‌గా సిద్దిపేటకు చెందిన జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ సూర్య వర్మని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం నియమించి, నియమకా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కష్ట సమయంలో పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకి తగిన ప్రాముఖ్యత ఉంటుందని, దానికి సూర్య వర్మ ఉదాహరణ అని అన్నారు. సిద్ది పేట నియోజకవర్గంలో నామినేట్ పదవులలో బీసీలకు అవకాశాన్ని కల్పిస్తూ, నియోజకవర్గంలోని మొదటిగా డాక్టర్ సూర్య వర్మను నియమిస్తూ, ఈ రోజు నియామక పత్రం అందజేసినట్లు తెలిపారు. అనంతరం డాక్టర్ సూర్య వర్మ మాట్లాడుతూ.. ఈ ప్రజా ప్రభుత్వంలో కష్టపడుతున్న ప్రతి కార్యకర్తను గుర్తించి, వారికి సరైన సముచిత స్థానం కల్పిస్తున్నందుకు మంత్రి పొన్నం ప్రభాకర్‌కి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, ఓబీసీ సెల్ నాయకులు సూర్య వర్మను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీతాబాలు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదులను గుర్తించి.. శిక్షించాలి

-మండల పాస్టర్స్ అసోషియేషన్ కమిటీ డిమాండ్
-పాస్టర్ ప్రవీణ్‌కు కొవ్వొత్తులతో నివాళులు



నవతెలంగాణ-బెజ్జంకి

తనకు తోచిన విధంగా సహాయ సహకారలందజేస్తూ సమాజ సేవ చేసే పాస్టర్ పగడాల ప్రవీణ్‌ను హత్యచేయడం ఉన్మాదానికి ఊతం పోయడమేనని మతోన్మాదులను ప్రభుత్వం గుర్తించి కఠినంగా శిక్షించి రాష్ట్రం సర్వమతాలకు నీలయమని చాటిచెప్పాలని మండల పాస్టర్స్ అసోషియేషన్ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద మండల పాస్టర్స్ అసోషియేషన్ అధ్వర్యంలో పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతికి కొవ్వొత్తులతో ప్రదర్శన చేపట్టారు. కమిటీ సభ్యులు, అయా గ్రామాల క్రైస్తవవులు అయన మృతికి ఘన నివాళులర్పించారు. మండల పాస్టర్స్ బోష ప్రభుదాస్, బొయిని ప్రసన్న కుమార్, బోష ప్రకాశ్,ఎర్ర అగస్టీన్, తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సంక్షేమం కోసం పనిచేస్తాం


-బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి



నవతెలంగాణ-సిద్ధిపేట

న్యాయవాదుల సంక్షేమం కోసమే పని చేస్తామని నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కోర్టులోని బార్ అసోసియేషన్ భవనంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమపై విశ్వాసంతో గెలిపించిన న్యాయవాదులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్, జూనియర్ న్యాయవాదుల సమస్యల పరిష్కారంలో తమ యూనియన్ కృషి చేస్తుందన్నారు. స్థానిక రాజకీయ నాయకుల అందరి సహకారంతో న్యాయవాదులకు కావాల్సిన సౌకర్యాలు సమకూరుస్తానని అన్నారు. ప్రధాన కార్యదర్శి తాటికొండ రమేష్ మాట్లాడారు. నూతన కమిటీలో ఉపాధ్యక్షులుగా లక్ష్మీనారాయణ, జాయింట్ సెక్రెటరీగా వెంకటాచారి, కోశాధికారిగా రాము, ఇతర కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం న్యాయవాదులు నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు.

పేకాట రాయల అరెస్ట్




నవతెలంగాణ-కొండపాక

ముగ్గురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకొని వారి నుంచి నగదు, సెల్ ఫోన్లు, ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు త్రీటౌన్ సీఐ విద్యాసాగర్ తెలిపారు. త్రీ టౌన్ సీఐ తెలిపిన వివరాలు ప్రకారం.. దోమలోనిపల్లి గ్రామ శివారులో మామిడి తోటలో పేకాట అడుచున్నారని సమాచారం మేరకు సిద్దిపేట త్రీ టౌన్ ఎస్.ఐ సంకుర్తి మల్లేశం, సిబ్బందితో కలిసి దాడి చేయగా జప్తినాచారం గ్రామనికి చెందిన ముస్త్యల శ్రీనివాస్, ముస్త్యల శ్రీకాంత్, ముస్త్యల దర్గయ్య పేకాట అడుచుండగా వారి వద్ద నుండి నగదు రూ.12,360, 03 సెల్ ఫోన్లు, 03 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

జై సంవిధాన్‌ను విజయవంతం చేయాలి

-జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలో వచ్చేనెల 2న జరిగే జై బాపు జై భీమ్ జై సంవిధాన్‌ను పార్టీ నాయకు లు విజయవంతం చేయాలని జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగ మూర్తి అన్నారు. శుక్రవారం హుస్నాబాద్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఒకటో వార్డులోని కస్తూర్బా కాలనీలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని 20 వార్డుల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్స్ చిత్తారి పద్మ, రవీందర్, వల్లపు రాజు, పున్న లావణ్య సది, కోమటి స్వర్ణలత సత్యనారాయణ భూక్య సరోజన తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం




నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం వీరన్నపేట గ్రామానికి చెందిన బింగి గౌరవ్వ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధప డుతూ శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ ఎంపీటీసీ ఎలికట్టె శివ శంకర్ గౌడ్ మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి

-గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం రంజాన్ పండుగ మాసం సందర్భంగా గజ్వేల్ మదీనా మసీదులో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. గతంలో ఏ ప్రభుత్వం కూడా మైనారిటీల సంక్షేమానికి కృషి చేయలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మైనార్టీలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేశామని గుర్తు చేశారు. ప్రతి బడ్జెట్లో మైనారిటీలకు ఎక్కువ ప్రాధాన్యతిస్తున్నామని స్వయం ఉపాధి కోసం అనేక పథకాలు తీసుకొస్తున్నమన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో 2014 ముందు ఉన్న అన్ని మసీదులకు తగిన నిధులు కేటాయించి పనులు చేపట్టినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మెన్ మద్దూరి మల్లారెడ్డి, మదీనా కమిటీ చైర్మెన్ మతిన్, డైరెక్టర్ వహీద్, కృష్ణ, బాబా, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, నాయకులు తదితర లు పాల్గొన్నారు.


మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు గ్రామానికి చెందిన ఎడ్ల పోచయ్య కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబ పరిస్థితి తెలుసుకున్న నంగునూరు మండల బీఆర్ఎస్ నాయకులు సనాదుల బాల పోచయ్య వెంటనే మాజీ సర్పంచ్ చౌడుచెర్ల మమత జయపాల్ రెడ్డి, సోసైటి చైర్మెన్ కోల రమేశ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కోల సునిత మహేందర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. వారు వెంటనే స్పందించి 125 కిలోల బియ్యాన్ని పంపించారు. బీఆర్ఎస్ నాయకులకు బాలపోచయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టండి: కొంగర రవి



నవతెలంగాణ-దుబ్బాక

ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం మాని దుబ్బాక అభివృద్ధిపై దృష్టి సారించాలని కాంగ్రెస్ దుబ్బాక మండలాధ్యక్షులు కొంగర రవి హితవు పలికారు. శుక్రవారం దుబ్బాకలో మీడియాతో వారు మాట్లాడారు. బెల్ట్ షాపులను ప్రోత్సహించిందే బీఆర్ఎస్ పార్టీ అని విమర్శించారు. 4 నెలల ముందే వైన్స్ టెండర్లను నిర్వహించింది బీఆర్ఎస్ కాదా అని నిలదీశారు. సిద్దిపేటలో పబ్బు ఏర్పాటు చేయలన్న ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డికి అప్పుడు ప్రజల ఆరోగ్యం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఒక ప్రణాళికబద్ధంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ సర్కార్ ను విమర్శిస్తే సహించబోమన్నారు. కాంగ్రెస్ దుబ్బాక మండల ఉపాధ్యక్షులు కడుదూరి నరేందర్ రెడ్డి,నాయకులు ఆకుల భరత్,ఐరేని సాయితేజ గౌడ్ పలువురున్నారు.

నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా

-మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్



నవతెలంగాణ-రాయపోల్

నిరుపేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మహమ్మద్ షాదుల్లా అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోగా విషయం తెలుసుకున్న ఆయన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆ కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉండి వారి పిల్లలను మైనార్టీ హాస్టల్లో చేర్పించి విద్యాబుద్ధులు నేర్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చింతకింది మంజూరు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తుగారి కిష్టారెడ్డి, మాజీ సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్ చారి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న అన్నదాన సత్రంలో పందికొక్కు



- కూరగాయల ఉపగుత్తేదారుగా సత్రంలోనే తిష్ట
- రోజు టీ, టిఫిన్, భోజనం అక్కడే..!
- సిబ్బందిపై హుకుం, ప్రశ్నిస్తే బెదిరింపు

కొమురవెల్లి మల్లన్న ఆలయ అన్నదాన సత్రంలో కూరగాయల ఉపగుత్తేదారు అవతారమెత్తి నెలల తరబడి తిష్ట వేశాడు. ప్రతిరోజు టీ నుంచి మొదలుకొని టిఫిన్, భోజనం అక్కడే చేస్తాడు. ఆలయ సిబ్బంది ఎవరైనా అదేంటని అడిగితే సిబ్బందిని బెదిరిస్తాడు. వండిన వంటకాలన్నీ వడ్డించాలని హుకుం జారీ చేస్తాడు. ఒక్కోసారి కిచెన్‌లోకి వెళ్లి తానే వడ్డించుకు తింటాడు. భక్తుల కడుపునిం దాల్సిన మల్లన్న అన్న ప్రసాదాన్ని ముప్పుటల దిగమింగుతు సిబ్బందిపై అజమాయిషి చలాయిస్తూ అక్కడే తిష్ట వేశాడు. కూరగాయల సరఫరా చేసే ఉపగుత్తేదారు అవతారమెత్తి సత్రంలో నెలలపాటు భోంచేస్తున్న విషయం ఆ నోట ఈ నోట బయటకు పొక్కడంతో పలువురు భక్తులు ముక్కున వేలేసు కుంటున్నారు. నెలల తరబడి సత్రంలో తిష్ట వేసి భక్తుల ఆకలి తీరాల్సిన మల్లన్న అన్న ప్రసాదాన్ని ఒక్కడే ఆరగిస్తూ సామాన్య భక్తుల కడుపు కొడుతున్నాడని చర్చించుకుంటున్నారు. ఆ కూరగాయల ఉపగుత్తేదారుకు అధికార పార్టీ నాయకుడి అండ మెండుగా ఉండడంతో విషయం తెలిసి కూడా ఆలయ అధికారులు ఏమీ అనలేకపోతున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

నవతెలంగాణ-కొమురవెల్లి

వివరాల్లోకి వెళితే.. కొమురవెల్లి మల్లన్న ఆలయంలో నిత్యాన్నదాన సత్రానికి ఒక్క సంవత్సరం పాటు కూరగాయలు సరఫరా చేసే టెండర్‌ను 2024 ఆగస్టు 21న గోపాల్ అనే వ్యక్తి అందరిక న్నా తక్కువ ధర కోడ్ చేసి దక్కించుకున్నాడు. గోపాల్‌కు దక్కిన కాంట్రాక్ట్‌ను అధికార పార్టీ నాయకుని అండతో పలుకుబడిని ఉపయోగించి ఓ వ్యక్తి ఆ టెండర్‌ను సబ్ కాంట్రాక్టుకు తీసుకున్నాడు. ఏడు నెలలుగా అతనికి తోచినవి, నాసిరకమైనవి, తక్కువ రేటు ఉన్నవి, ప్రతిరోజు ఒకే రకమైన కూరగాయలు సరఫరా చేస్తున్నా అధికార పార్టీ నాయకుడి అండ ఉండడంతో ఎవరూ ఏమీ అనలేకపోతున్నారట. సత్రంలో అతను తెచ్చిన కూరగాయలే వండాలని ఆర్డర్ వేయడంతో, సిబ్బంది నోరు మెదపకుండా ఇచ్చిన కూరగాయలనే వండుతూ ఇన్నాళ్లు కాలం వెళ్లదీశారని, ఒకటి రెండు సార్లు సిబ్బందికి అతనికి గొడవలు కూడా జరిగాయని సమాచారం. ఆరు నెలలపాటు అన్నదాన సత్రంలో అతను తెచ్చినవే కూరగాయలుగా, ఆయ న చేసిందే భోజనంగా సాగింది. ప్రస్తు తం కూరగాయల ధరలు కాస్త పెరగ డంతో తనకు గిట్టుబాటు కావ డం లేదని కూరగాయలు సరఫరా చేయలేనని గత రెండు రోజులుగా కూరగా యల సప్లై అర్ధాంతరంగా నిలిపేశాడని సమాచారం. వెంటనే ఆలయ ఉన్నత అధికారులు స్పందించి సదరు గుత్తేదారు ద్వారా కూరగాయల సప్లై కొనసాగిం చేలా ఆలయ అధికారులు చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

భక్తుల కొరకు అన్న ప్రసాద వితరణ

మల్లన్న భక్తుల ఆకలి తీర్చడం కోసం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయఅధికారుల పర్యవేక్షణలోనే నిర్వహిస్తున్నారు. ఆదివారం ఒక్క రోజు 200 మంది భక్తులకు, మిగతా రోజుల్లో 100 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరుగుతుంది. స్వామిపై నమ్మకంతో దాతల సహకారం అందుతుంది. భక్తుల నుండి విరాళాలు వస్తున్నాయి. భక్తులు రూ.లక్ష చెల్లించి మహారాజ పోషకులుగా శాశ్వత సభ్యత్వం పొందుతున్నారు. నిర్వహణలో లోపాలను సరి చేయడంలో ఆలయ అధికారులు విఫలమవుతున్నారనే విమర్శలు వస్తున్నాయి ఇలాంటి పందికొక్కుల భరతం పట్టాలని పలువురు భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

సమస్యను వెంటనే పరిష్కరిస్తాను



ఆలయంలో అవినీతి అక్రమాలకు పాల్పడిన ఉపేక్షించేది లేదు. అన్నదాన సత్రానికి కూరగాయలు సరఫరా చేస్తున్న వ్యక్తి సత్రంలోనే ప్రతిరోజు భోంచేస్తున్న విషయం తెలిసింది. వద్దని చెప్పాము. నాణ్యమైన కూరగాయలు సరఫరా చేయాలని నిబంధన ఉంది. వెంటనే చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరిస్తాను.

-ఆలయ ఈఓ రామంజనేయులు

ఆలయాన్ని ఈఓ పట్టించుకోవడం లేదు



కూరగాయల ఉప కాంట్రాక్టర్ సత్రంలో తిష్ట వేసి భక్తులకు అందాల్సిన అన్న ప్రసాదాన్ని ఓ వ్యక్తి ఏడు నెలల పాటు భోంచేస్తూన్నా ఆలయ అధికారులు పట్టించుకోకపోవడం విడ్డురంగా ఉంది. ఆలయంలో అనేక అవినీతి అక్రమాలు జరుగుతున్నాయి ఈవో పట్టించుకోవాలి.

-శెట్టిపల్లి సత్తిరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

సత్రంలో సమస్య దృష్టికి వచ్చింది




అన్నదాన సత్రంలో సమస్య మా దృష్టికి వచ్చింది వెంటనే పరిష్కరిస్తాం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకుం టాము. ఆలయ పవిత్రతను కాపాడడానికి ధర్మకర్తగా నా వంతు కృషి చేస్తా.

-ఆలయ ధర్మకర్త జయప్రకాశ్ రెడ్డి

ఉపాధి హామీ పనుల్లో సౌకర్యాలు కల్పించాలి


-ఏపీవో కిషన్



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

ఉపాధిహామీ పనుల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని ఏపీవో కిషన్ రాజ్ అన్నారు. శుక్రవారం సిద్ధిపేటరూరల్ మండలం ఇరుకోడు గ్రామంలో భూమి చదును చేస్తున్న పనులను, నర్సరీని, పరిశీలించారు. పనికి వచ్చినటువంటి కూలీల వివరాలకు సంబంధించిన మస్టర్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా కిషన్ రాజ్ మాట్లాడుతూ.. కూలీలు ఉదయం తొందరగా వచ్చి పనులు చేసుకోవాలని, ఏమైనా పని మిగిలి ఉంటే సాయంత్రం ఎండ తీవ్రత తగ్గిన తర్వాత ఏ రోజు చేయాల్సిన పనులను ఆ రోజే పూర్తి చేసుకోవాలని చెప్పారు. కొలతల ప్రకారం పని చేసి కూలీ డబ్బులు గిట్టుబాటు అయ్యేలా చేసుకోవాలని సూచించారు. కూలీలకు ఉన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనుల వద్ద కనీస సౌకర్యాలు నీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్స్, మెడికల్ కిట్స్ తప్పనిసరిగా పని ప్రదేశం ఉండే విధంగా చూడాలన్నారు. గ్రామంలోని రైతులు వ్యవసాయ బావుల వద్దకు రోడ్లు కానీ, పండ్ల తోటలు కానీ, ఉపాధి హామీ పథకంలో ఎంపిక చేసినటు వంటి పనులను, అవసరం ఉన్న పనులను రైతులు గుర్తించి వాటికి సంబంధించిన డాక్యుమెంట్స్ గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజేసి పనులు మంజూరు చేయించు కోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపం చాయతీ కార్యదర్శి కిషన్ రావు, కారోబార్ ఎల్లయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మారెడ్డి మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి






నవతెలంగాణ-నంగునూరు

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కోసం అర్హులు అందరూ దరఖాస్తు చేసుకోవాలని సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు రాజీవ్ వికాసం పథకం ద్వారా స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, యువత అర్హులైన వారందరూ వచ్చేనెల ఏప్రిల్ 5 వరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ పథకానికి ఈ నెల నుంచి ఏప్రిల్ 5 వరకు రాష్ట్రం యువత ఈ పథకానికి దరఖాస్తు చేసుకొని ఉపాధి పొందాలని కోరారు.

నవతెలంగాణ-ములుగు

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన వారు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని నియోజకవర్గ యువజన మాజీ అధ్యక్షులు కడపల కృష్ణారెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా వెనక బడిన వర్గాల యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం చేయుతనిస్తుందని తెలిపారు. యువత ఆర్థిక కార్యకలాపాలలో వృద్ధి సాధించడానికి అవసరమైన యూనిట్లను సిద్ధం చేయడం ద్వారా ఆర్థిక వృద్ధిని పెంపొందించడంతో పాటు నిరుదోగాన్ని అధిగమించడమే కాంగ్రెస్ లక్ష్యమని చెప్పారు.

మట్టి ఆపరు..ఆగదు




-అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు
-దర్జాగా కళ్ళముందే రవాణా
-టిప్పర్ల రాకపోకలతో భయాందోళనకు గురవుతున్న వాహనాదారులు
-నాలుగైదు రోజుల నుంచి రోడ్డుపై వెళ్తున్న

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్లకు అక్రమంగా మట్టిని టిప్పర్లతో తరలింపు రూరల్ మండలంలో యదేచ్ఛగా కొనసాగుతుంది. గతంలో మట్టి వ్యవహారంపై పేపర్లలో అనేక కథనాలు వచ్చిన చూసి మాత్రమే స్పందించిన అధికారులు మళ్లీ వాటిని ఎప్పటిలాగే వదిలేస్తూ ప్రభుత్వ ఆదాయం దుర్వినియోగం కావడానికి అధికారులు పాత్ర ఉంటుందని మనకు స్పష్టంగా అర్థం అవుతుంది. మండల పరిధిలోని ఇర్కోడ్ గ్రామ శివారు భూములలో ఈ వ్యవహారం నాలుగు, ఐదు రోజులుగా నిత్యం కొనసాగుతూనే ఉంది. దీంతో ఇర్కోడ్ గ్రామ ప్రజలు, రైతులు, రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. మైనింగ్ డిపార్ట్మెంట్, రెవెన్యూ డిపార్ట్మెంట్ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేపడుతుండగా సొంత పట్టగలిగిన భూముల నుంచి కూడా మట్టి తవ్వకాలు చేపట్టాలంటే వాటికి సంబంధించిన అధికారుల నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కానీ వాటిని బేఖాతరు చేస్తూ అక్రమ సంపాదనకు అలవాటు పడిన కొంతమంది వ్యాపారస్తులు యదేచ్ఛగా ఎర్రమట్టిని నూతన వెంచర్లకు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. మండలంలో జరుగుతున్న మట్టి దందా పై మైనింగ్, పోలీస్, రెవెన్యూ విభాగాల అధికారులు ఆరా తీస్తున్నట్టుగా పైకి చెబుతున్నా, లోలోన మాత్రం వీరి అనుమతులతోనే యదేచ్ఛగా ఈ దందా సాగిస్తున్నట్లు తెలుస్తోంది. లేకపోతే అడ్డు అదుపు లేకుండా, విచ్చలవిడిగా టన్నుల కొద్దీ మట్టిని వ్యాపారాలు ఎలా తరలిస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి అక్రమ మట్టి దందాపై సంబంధిత విభాగాల అధికారులు అందరూ దృష్టి సారించి కట్టడి చేయాలని లేకపోతే చెరువులు, గుట్టలు, లూటీ అవుతాయని పలువురు అంటున్నారు.


కోనోకార్పస్ చెట్లను వెంటనే తొలగించాలి



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేటలో ప్రమాదకరంగా మారిన కోనోకార్పస్ చెట్లను వెంటనే తొలగిం చాలని మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గందె సంతోష్, ప్రధాన కార్యదర్శి గంప శివకుమార్ మున్సిపల్ అధికారులను కోరారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం కమిషనర్ ఆశ్రిత్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గతంలో సిద్దిపేటలో పెద్ద ఎత్తున కోనో కార్పస్ మొక్కలు నాటారన్నారు. కానీ ఇవి మానవాలికి ముప్పుగా పరిణమించాయన్నారు. ఈ చెట్లు ఆక్సిజన్ పీల్చుకొని కార్బన్డయాక్సైడ్ విడుదల చేయడం వల్ల శ్వాస కోశ సమస్యలు ఉత్పన్నమ వుతాయన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రమాదకరంగా ఉన్న ఈ చెట్లను వెంటనే తొలగించి ఆక్సిజన్ పంచే మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కిరణ్, సతీష్, శ్రావణ్, బాల కిషన్, రమేష్, గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై గజ్వేల్ షీటీం అవగాహన




నవతెలంగాణ-మర్కుక్

విద్యార్థులు చట్టాలపై అవగహన కలిగి ఉండాలని గజ్వేల్ షీటీమ్ ఏఎస్ఐ శ్రీరాములు, మర్కుక్ ఎస్ఐ దామోదర్‌లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన మర్కుక్‌లో గల కస్తూర్బి గాంధీ బాలికల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకుండ, విద్యార్థులు చదువుపై ధ్యాస పెట్టాలన్నారు. ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలని, సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. షీటీమ్ ప్రాముఖ్యత నిర్వహించే విధులు, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు , బాల్య వివాహాలు, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాలపై వివరించారు. సోషల్ మీడియా పరిణామాల సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుంచి ఎలా రక్షణ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మీ , ఉపాధ్యాయులు మహిళా కానిస్టేబుళ్లు, విద్యార్థులు, తదితరులున్నారు.

ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటుపై ఆరోపణలు సరికాదు

-కాంగ్రెస్ మండలాధ్యక్షుడు, మార్కెట్ వైస్ చైర్మెన్ బంక చందు




నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్‌కు ఇటీవల మంజూరైన ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుపై కొంత మంది నాయకులు చేస్తున్న ఆరోపణలు సరికాదని హుస్నాబాద్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు, మార్కెట్ వైస్ చైర్మెన్ బంక చందు అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొంతమంది నాయకులు కాలేజీ ఏర్పాటు దూరం అవుతుందని అవస్తవాలు మాట్లాడడం సరికాద న్నారు. అన్ని విధాల ఆలోచించే మంత్రి ఉమ్మాపూర్ గ్రామ పరిధిలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించా రన్నారు. హుస్నాబాద్ నుండి హనుమకొండ వెళ్లే రోడ్డుకు కేవలం కిలోమీటర్ నర దూరం లోనే ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు జరుగుతుందన్నారు. అవేమీ తెలియకుం డా కొంతమంది నాయకులు పనికట్టుకొని అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఆరోపణ లు మానుకోని అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ బొంగుని శ్రీనివాస్ గౌడ్, నాయకులు తరాల మహేందర్, వెన్నె రాజు, కోడముంజ మహేందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గ్రామాల అభివృద్ధి

-కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ-తొగుట

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే గ్రామాలు అభివృద్ధి అవుతున్నాయని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో వెంకటేశ్వర దేవాలయం మెయిన్ రోడ్డు నుంచి పోచమ్మ దేవాలయం వరకు ఎంజీఎన్ఆర్ఇజీఎస్ రూ.10 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారభించారు.

అనంతరం ఆయన జప్తి లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన పట్నం ఎల్లయ్య రూ.2 లక్షల ఎల్ఓసి అందించారు. ఇందారమ్మ కమిటీ సభ్యులు కంకణాల బాలకృష్ణ తండ్రి నవనీతం గుండె పోటుతో మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాల సంఘ నాయకులు కమిటీ హల్ నిర్మించాలని వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, ఉపాధ్యక్షులు బెజ్జన బోయిన అనిల్, సొసైటీ డైరెక్టర్ అలువాల కృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు ఓలపు నారాయణ, సీనియర్ నాయకు లు గాంధారి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ కో ఆర్డనేటర్ విజయ్ రెడ్డి (అమర్), మాజీ సర్పంచ్ కొండల్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొ న్నారు.


రంజాన్ తోఫా కిట్ల పంపిణీ




నవతెలంగాణ-సిద్ధిపేట

మాజీ సీఎం కేసీఆర్ హయంలో ముస్లింలకు ప్రతి ఏడాది రంజాన్ కిట్లను పంపిణీ చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలను పూర్తిగా విస్మరించిందని, 26వ వార్డు కౌన్సిలర్ కేమ్మసారం ప్రవీణ్ సొంత ఖర్చుతో కిట్లను అందించడం అభినందనీయమని మాజీ మున్సిపల్ చైర్మెన్ రాజనర్సు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక కాంగ్రెస్ నాయకులు రంజాన్ తోఫాను కూడా రాజకీయం చేసి, పేద ముస్లింలకు అందకుండా చేస్తున్నారన్నారు. ప్రవీణ్ మాదిరిగా ఇతరులు కూడా నిరుపేదలకు సాయం చేయాలని కోరారు. ప్రవీణ్ మాట్లాడుతూ.. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదేశానుసారం ప్రత్యేకంగా ముస్లింలకు రంజాన్ కిట్లను అందజేస్తున్నట్లు తెలిపారు. ముస్లింలు అందరూ సంతోషాలతో రంజాన్ పండుగ చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కనకరాజు, నాయకులు వజీర్, మల్లేశం, లక్ష్మీనారాయణ, బాబా, మల్లారెడ్డి, సాయి పలువురు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు





నవతెలంగాణ-దుబ్బాక

రంజాన్ పండుగను పురస్కరించుకొని శుక్రవారం దుబ్బాక పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో ఈ.సంజీవ్ కుమార్ మాట్లాడారు. పండుగలను మతసామరస్యంగా చేసుకోవాలన్నారు.ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జే.ప్రభుదాస్, పలు మండలాల ఎమ్మార్వోలు,నాయబ్ తహశీల్దార్లు ,ఆర్ఐలు, పలువురు కాంగ్రెస్ నాయకులు, దుబ్బాక మస్జిద్ కమిటీ అధ్యక్షులు ఎండీ.ఖలీల్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్ధిపేట : ప్రభుత్వం ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం మదిన ఫంక్షన్ హాల్‌లో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు పండ్లను తినిపించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా ఉంటుందని అన్నారు. అర్బన్ మండల తహసిల్దార్ సలీం, ముస్లిం మత పెద్దలు హా ఫేస్ సమీ సాహెబ్, ముఫ్తీ కరీం పటేల్ సాహెబ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్: రంజాన్ పండుగ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని దౌల్తాబాద్ తహసీల్దార్ చంద్రశేఖర్ రావు అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల కేంద్రం వీఆర్ఆర్ గార్డెన్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఖర్జూర, పండ్లు తినిపించి వారి ఉపవాసదీక్షను విరమింపజేశారు. రంజాన్ మాసం ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైనది అని తెలిపారు. ఆయనతో పాటు ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్, నయాబ్ తహశీల్దార్ జహీరొద్దీన్, గిర్దావర్ నాగరాజు, జూనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

